# హాస్యానందం

సంపూర్ణ హాస్య మాస పత్రిక

తెలుగులో
వెలువడుతున్న
ఏకైక
హాస్య మాస పత్రిక

అక్టోబర్-2022
వెల: రూ.20



9 కథలు...
78 కార్టూన్లతో
నవ్వుల జువ్వలు


Sri Krishhnaa Natural Foods

Symbol of Purity

Dasara Offer 10% Discount

Cold Pressed Oils


Coconut Oil ✦ Sunflower Oil,
Ground Nut Oil ✦ Seasome Oil

Forest Raw Honey ✦ A2 Pure Cow Ghee ✦ Millets Flakes ✦ Jaggery Powder

FSSAI SAFETY ASSURED REGISTERED

FREE DELIVERY

& 9441817281, 8125297281



చవకబారు వస్తువులు విలువైనవి కావు...
విలువైన వస్తువులు చవకగా ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548

తెలుగులో వెలువడుతున్న ఏకైక హాస్యమాస పత్రిక

# హాస్యానందం

అక్టోబర్-2022

20వ సంవత్సరం

220 వ సంచిక

ఆనందం
ఆయురారోగ్యాలకు
అభయం!

*Publisher& Editor-*
*Ramu.P*

*Full Pillar* :
Bnim

*Cartoon Feature Editor*:
Bachi

*D.T.P:*
P. Ramalakshmi, 9440304993

*Digital Media Director:*
Surya Surya toonS .com

సంవత్సర చందా-రూ.300/-
(పోస్టల్ చార్జీలతో)

2 సంవత్సరాల చందా-రూ.500/-
(పోస్టల్ చార్జీలతో)

జీవిత చందా- రూ.5000/-లు

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

**Hyderabad & Secunderabad Distributor:**
M.Panduranga,
**Risingsun News Agency**
Abids, Hyderabad.
Cell. 9666680857.




ముఖచిత్రం:
ప్రణికాన్విక

**Photo:** Vinay Kumar Manne
**Custumes:**
Priyanka Panda Designer Studio

email:
**hasyanandam.mag@gmail.com**
web:
**www. hasyanandam.com**

*Well Wishers:*
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana
Dr.V.V.Rama Kumar
Gudibandi Venkata Reddy

*Prize Sponsers*
K.V.V.Satyanarayana,
*Cartonist* JSR,
K.Sundaresayya&
Satyavathi,
J.Nageswara Rao,
T.R.Babu

*Creative Team*
Kandlakunta SarathChandra
Vadlamannati Gangadhar
Dayakar
Dr. Ravella
Krishna
Bomman
GopalKrishna
Venkat
Ramsheshu
Nagisetty

గమనిక:
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

Smile in Every Page...Satisfaction in Every Smile

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...


## కథలు...

| | | |
|---|---|---|
| ఫ్లాట్‌లో పాట్లు | -నల్లపాటి సురేంద్ర | -14 |
| గీత గోవిందం | -బుద్ధవరపు కామేశ్వరరావు | -18 |
| ఇంతింతై వటుడింతై... | -కె.వి.సుమలత | -22 |
| క్షణికానందం | -బొందల నాగేశ్వరరావు | -28 |
| ప్రాప్తం | -కంచనపల్లి ద్వారకనాథ్ | -32 |
| పిల్ల దెయ్యానికి పెళ్ళి కుదిరింది | -బోలెం సత్యనారాయణ | -36 |
| గ్రూప్ వైరాగ్యం | -నిమ్మగడ్డ కృష్ణ | -40 |

## శీర్షికలు

| | | |
|---|---|---|
| 'పన్'చదార చిలుకలు | -శంకరనారాయణ | -7 |
| ఈనెల ప్రోత్సాహక బహుమతులు | | -8 |
| నవ్వులాట | -గాంధీ మనోహర్ | -10 |
| ఫన్‌పంచ్ | -గుండు సుదర్శన్ | -26 |
| తర్కారావు కథలు | -గంగాధర్ వడ్లమన్నాటి | -31 |
| నవ్వించే రాగాలు | -ఎన్.పి.ఎస్.రావు, విట్టుబాబు | -42 |

## స్పెషల్స్

| | | |
|---|---|---|
| మినీ హాస్యకథల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం | | -12 |
| నవ్వు జువ్వలు | -గోపాలకృష్ణ | -13 |
| విలువైనది | -దయాకర్ | -25 |
| నవ్వు జువ్వలు | -బొమ్మన్ | -30 |
| నవ్వు జువ్వలు | -నాగిశెట్టి | -35 |
| ఆడాళ్ళూ మీకు జోహార్లు | -డి.శంకర్ | -43 |

## సీరియల్


| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | -కంఢ్లకుంట శరత్‌చంద్ర | -44 |

## కార్టూన్ శీర్షికలు

| | | |
|---|---|---|
| అబ్బాయి పెళ్ళి | -జయదేవ్ | -16 |
| నవ్వుకొమ్మచ్చి | -సరసి | -20 |
| ఏడువారాల నవ్వులు | -అరుణ్ | -24 |
| మోకన్న | -ప్రేమ్ | -34 |
| స్పోర్టివ్ | -బాచి | -37 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -38 |
| దెయ్యాల గోల | -ఎన్.పి.ఎస్.రావు | -46 |
| ఫొటోటూన్ | -రఘు | -47 |
| నచ్చిన కార్టూన్‌కి కానుక | | -48 |






## ఈ సంచికలో కార్టూనిస్టులు

- ✦ రామకృష్ణ
- ✦ జయదేవ్
- ✦ సరసి
- ✦ ఏవీఎమ్
- ✦ బాచి
- ✦ గాంధీ
- ✦ గోపాలకృష్ణ
- ✦ అరుణ్
- ✦ నాగిశెట్టి
- ✦ దయాకర్
- ✦ భాను
- ✦ రామ్‌శేషు
- ✦ డి.శంకర్
- ✦ శ్రీ
- ✦ శర్మ
- ✦ వర్మ
- ✦ టి.ఆర్.బాబు
- ✦ బుస్సామార్టిన్
- ✦ చక్రవర్తి
- ✦ సునీల్
- ✦ బొమ్మన్
- ✦ దొరశ్రీ
- ✦ ప్రేమ్
- ✦ శంబంగి
- ✦ సీతారామ్
- ✦ తోపల్లి ఆనంద్
- ✦ ప్రసిద్ధ
- ✦ ఎన్.పి.ఎస్.రావు
- ✦ పెండేల
- ✦ షేక్‌సుభాని
- ✦ పులిపాక
- ✦ రంగాచారి
- ✦ ఉత్తమ్
- ✦ దాస్
- ✦ రఘు
- ✦ మోహన్ కుమార్
- ✦ పి.పి.నాయుడు
- ✦ శేఖర్‌బాబు
- ✦ సురేంద్ర
- ✦ వందన శ్రీనివాస్
- ✦ దేవిడ్
- ✦ ఎమ్.ఎ.రవూఫ్
- ✦ నాథ్

## హాయ్...సానందంగా...



**హాస్యానందం అభిమానులకు...**
**ఆప్తులకు... హాస్యప్రియులకు,**
**సన్నిహితులకు దసరా, దీపావళి శుభాకాంక్షలు.**

పండుగలు... సంతోషానికి, ఆనందానికి హేతువులు. అయినవాళ్ళందరూ ఒకచోట కలసి ఆనందంగా గడపడమే ఈ పండుగల పరమార్ధం. కల్మషం లేని మనసులు... అనురాగాలు... మనుషుల మధ్య సత్సంబంధాలు ఏర్పడటానికి పునాదులు. చెడుపై మంచి సాధించిన ఈ పండుగల పరమార్ధం గ్రహించి, మన ఆలోచనలు, మెరుగు పరుచుకుంటూ... 'మంచి' భావనలతో అందర్నీ గౌరవిస్తే... మన ప్రవర్తన ఎదుటివాళ్ళనే కాదు మనల్ని కూడా సంతోషంగా ఉంచుతుందనేది నిజం! ప్రతిరోజూ అందరితో కలవటం, గడపటం కుదరకపోవచ్చు... కాబట్టి కనీసం ఈ పండుగ రోజుల్లో అయినా అందరూ ఒక చోట కలిసి పలకరించుకుని కాలం గడిపితే... ఆనందం ఎక్కడో వుండదు, మనం మలచుకునే మన జీవన విధానంలోనే వుంటుందనే విషయం బోధ పడుతుంది. బాధాకరమైన విషయం ఏమిటంటే 'కమ్యూనికేషన్ వ్యవస్థ' ఇంతగా అభివృద్ధి చెందినా... మనుషులు మధ్య 'కమ్యూనికేషన్' మాత్రం పెరగటం లేదు. ప్రస్తుతం మెసేజ్‌లతోనే సరిపెట్టుకుంటున్న మనం, ఒక్క నిముషం మాట్లాడితే ఎంత బాగుంటుందో అనుభవిద్దాం! అలా చేయకపోవటానికి కారణం 'బిజీ' అనే లాజిక్‌తో సమర్ధించుకుంటున్నాం గాని, మనం ఏం పోగొట్టుకుంటున్నామో తెలుసుకోలేక పోతున్నాం. నేను, నా కుటుంబం అనే భావన నుండి... మనం, మన కుటుంబం అన్న భావనని అలవరచుకుందాం... రోజూ కాకపోయినా ముఖ్యమయిన రోజుల్లో అయినా పలకరించడమో, కలవడమో చేసి, ఆత్మీయతను పెంచుకుంటూ, ఆనందం మన 'చేతల్లోనే' ఉంటుందని నిరూపిస్తూ... పండుగ చేస్కుందాం!

అందరూ హాయిగా... ఆనందంగా... ఆరోగ్యంగా...
ఉండాలని కోరుకుంటూ.....







✦ **నిమ్మగడ్డ కృష్ణ,హైదరాబాద్**

భ్రమలు, నిజాలు కావా, అని లోతుగా వెళ్లకుండా ఆస్వాదించండి, అప్పుడే ఆనందంగా ఉండగలం, ఆత్మని తృప్తి పరచుకుంటు నటిస్తూనే అందరితో కలసిమెలసి జీవించాలి... అంటూ జీవిత సత్యాన్ని చక్కగా తెలిపిన సంపాదకులు శ్రీరాముగారికి మా ధన్యవాదాలు.

✦ **పి.వి.రాజశేఖర్,ముంబై**

సెప్టెంబర్ హాస్యానందం ముఖచిత్రం చాలా బాగుంది. ముఖ్యంగా ఇంగ్లీష్‌లో పెట్టిన కొటేషన్ సూపర్. వెంకటరెడ్డిగారు నిర్వహించిన కథల పోటీలో బహుమతి పొందిన కథలు వేటికవే ప్రత్యేకంగా బాగున్నాయి. కథలకు వేసిన బొమ్మలు పేజీని మరింత అందం సంతరింపజేసాయి... అయితే ఈ సంచికలో మాకు సుదర్శనంగారి దర్శనం మాకు కలుగలేదు. వచ్చే సంచిక నుంచి మాకు పంచ్‌ప్రాప్తం కలగాలని ఆశిస్తూ... మంచి పత్రికని వెలువరుస్తున్న మీకు అభినందనలు.



✦ **ఆర్.శైలజారాణి,విశాఖపట్టణం**

సెప్టెంబర్ హాస్యానందం 14 కథలతో నవ్వుల ప్యాక్‌తో సూపర్‌గా ఉంది. ఈ సంచికలో హాయ్‌సానందంగాలో ఎడిటర్ గారు చెప్పినట్లు 'మనం ఆనందంగా ఉంటూ మన చుట్టూ ఉన్న వాళ్ళనూ ఆనందింపజేద్దాం' అన్న మాటలు మాకెంతో నచ్చాయి. ఈ సంచికలో గుండుగారి పేజీ మిస్ అయినందుకు కాస్త నిరుత్సాహం కలిగింది. ఈ సంచికలో ప్రచురించిన కథల పోటీలో గెలుపొందిన కథలు చిన్నగా ఉండి, చాలా చక్కగా ఉన్నాయి. నాటు హాస్యం కాకుండా నీట్ హాస్యం మాకందిస్తున్న మీకు, మీ టీంకు మా ధన్యవాదాలు.

✦ **ఎస్.కిరణ్ కుమార్, రాజమండ్రి**

నవ్వులతో ఆనందాన్ని పంచుతున్న హాస్యానందం సెప్టెంబర్ పత్రిక 14 కథలతో, 48 కార్టూన్లతో కళకళలాడుతూ నవ్వులు విరజిమ్మాయి. పత్రిక సొంతం ఆరోగ్యకరమైన హాస్యంతో మా మనసులని ఆనందపరిచింది. ప్రతినెలా కార్టూన్లకు ఇస్తున్న ప్రోత్సాహక బహుమతులు మరే ఇతర పత్రికలు చేయలేనటువంటి ప్రయోగం. కార్టూనిస్టులకు హాస్యానందం ఇస్తున్న ప్రోత్సాహం నిజంగా గ్రేట్! మీ కమిట్‌మెంటే మీకు శ్రీరామరక్ష!

✦ **జి.మనోజ్ కుమార్, విజయవాడ**

తెలుగులో హాస్యపత్రిక లేని లోటు తీరుస్తున్న హాస్యానందంకు ముందుగా నా ధన్యవాదాలు.ఒక పత్రిక నిర్వహించటమే కష్టతరమైన ఈ రోజుల్లో ఒక మంచి పత్రిక నెలనెలా ఏమాత్రం ఆలస్యం కాకుండా విడుదల చేస్తున్న మీకు ఎన్ని అభినందనలు చెప్పినా తక్కువే! ఎడిటోరియల్‌లో మీరు ఇస్తున్న విషయాలు ఆనందానికి చాలా సింపుల్ చిట్కాలు! అవి పాటించగలిగితే కచ్చితంగా ఆనందం, సంతోషం మన స్వంతమౌతుందనేది అక్షర సత్యం. మీ హాయ్ సానందానికి కృతజ్ఞతా పూర్వక అభినందనలు.

✦ **వై.కిరణ్మయి, నెల్లూరు**

సెప్టెంబర్ హాస్యానందం పత్రిక చాలా బాగుంది. ముఖచిత్రం మీద ఇంటిల్లీపాది హాస్యానందం చదువుతున్న బొమ్మ గొప్పగా ఉంది. ఈ సంచికలో ప్రచురించిన కథలు, కార్టూన్లు అన్నీ నవ్వించడంలో సఫలీకృతమయ్యాయనే చెప్పాలి. శంకరనారాయణగారి ఫన్‌చదార చిలుకలు బిట్స్ తెలుగు మాటల్లోని సొగసుల్ని ప్రతిబింబిస్తున్నాయి. గాంధీగారి నవ్వులాట కథలో అప్పు ఇవ్వనందున అతను పడిన పాట్లు భలే గమ్మత్తుగా చెప్పారు రచయిత. అలాగే భేతాళ కథల్లా ఉంటున్న తర్కారావు కథలు కూడా చాలా బావుంటున్నాయి. గంగాధర్‌గారికి అభినందనలు.

---

ఆగష్టు ఫన్ పంచ్‌లో ఎక్స్‌లెంట్ ఆన్సర్స్. కంగ్రాట్యులేషన్స్ & థాంక్స్ టు సుదర్శనంగారు.
**-యండమూరివీరేంద్రనాథ్**

---

**నవ్వు... నవ్వు.... నవ్వు ....**

నవ్వు నవ్వు నవ్వు...
నవ్వే బ్రతుకున వరం!
నవ్వును పొందే భాగ్యం...
మనిషికి మాత్రమే సొంతం!
నవ్వు నవ్వు నవ్వు...
నవ్వే ముఖానికందం!
ఆనందానికి మూలం...
ఆరోగ్యానికి ఔషధం!
నవ్వు నవ్వు నవ్వు...
నలుగురు మెచ్చే భాగ్యం!
మదినిండే వికాసం...
వత్తిడి తొలగించే మార్గం!
నవ్వు నవ్వు నవ్వు...
నరాలకొసగును ఉత్తేజం!
మొఖానికిచ్చును వ్యాయామం...
మనస్సుకింపగు ఆహ్లాదం!
నవ్వు నవ్వు నవ్వు...
నవరసాలలో శ్రేష్ఠం!
నవ్వుల, పువ్వులు వర్షం...
కురిపించును హాస్యానందం!

**-పి.పి.నాయుడు**

---

**విచారించడానికి సవాలక్ష కారణాలు!**
**డౌంట్!**
**ఇందుకేనా మనుషులున్నది?**
**సృష్టిలో నవ్వే లక్షణం ఉంది**
**ఒక్క మనిషికే!**
**దాన్నలా మరుగున పడేయకండి!**
**ఆ 'సవాలక్ష' కారణాలని**
**మరుగున పడేయడానికి**
**హాస్యానందం**
**చదవండి...**
**మీరే అంటారు....**
**నిజమే సుమా అని!!**



# 'పన్'చదార చిలుకలు

'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ

*Cartoons: Ramseshu*



'కవర్' ఇస్తేనే
కవర్ చేస్తాం...
అంటారు
అవినీతి జర్నలిస్టులు.



మనిషికి ఉండేది...
'నరాల బలహీనత'.
దేవుడికి ఉండేది
'వరాల బలహీనత'!



గర్భిణులకు డెలీ'వర్రీ'
సహజం!



'పుట్టగతులు'
లేక పోవడమే
మోక్షం!





'గోలు' ఉన్నవాడికే గగ్గోలు!



విజేతలు చేసుకునేవి
'విన్'స్యాలు.



డ్రైవర్లు 'బండి'తులు



ఎంతోమందికి సంపాదనే
'యావ'గేషన్




డైవర్సు అంటే విడాకులు
మ్యారేజ్ అంటే కలుపాకులా?!



చెడ్డరాతలు
రాసేవాళ్ళు
కి'రాత'కులు




డ్రైవింగ్
లైసెన్స్
'వీల్' నామా!



చెట్టుకింద
కూర్చోడం
'ట్రీ'ట్‌మెంటే!



తినేవాడికి 'బొ్రర'
పెరుగుతుంది...
వినేవాడికి 'బుర్ర'
పెరుగుతుంది.



రక్తదాతలూ
'రక్త సంబంధీకులే'




# ఈ నెల ప్రోత్సాహక బహుమతులు

మన కార్టూనిస్టులను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి కొంతమంది **కార్టూన్ ఇష్టులు**
**ఒక మంచి కార్టూన్‌కి రూ.500/-లు** బహుమతిగా ఇస్తున్నారు.




కార్టూన్ ఇష్టులు
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
**ఈ రెండు కార్టూన్‌లకి**
**500 రూపాయలు చొప్పున**
**రూ.1000/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.







చిత్రకారులు
**శ్రీ జె.నాగేశ్వరరావు గారు**
**ఈ కార్టూన్‌కి**
**రూ.500/-లు**
బహుమతిగా ఇస్తున్నారు.







కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
**ఈ కార్టూన్‌కి**
**500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.







కార్టూనిస్టులపై
ప్రేమతో, వాత్సల్యంతో
**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి వార్లు**
ఈ కార్టూన్‌కి
**500 రూపాయలు**
బహుమతిగా ఇస్తున్నారు.






రామకృష్ణ ఫౌండేషన్
సమర్పించు కార్టూన్



# నవ్వులాట

గాంధీ మనోహర్, 98490 51846

## తప్పు చేసిన అప్పు

**గో**కుల్‌కు వచ్చిన కష్టం అల్ ఖైదా టెరరిస్ట్ లకు కూడా రాకూడదు. ఇతగాడి గురించి ఎందుకు ఇలా అన్నానో ముందు ముందు మీకే తెలుస్తుందిలే.

✦✦✦

జోగారావ్ భార్య చాల రోజుల క్రితమే చని పోయింది. ఈ దుర్ఘటన తర్వాత జోగారావ్‌కు పిల్లనిచ్చే వాళ్ళు లేకపోవడంతో మళ్ళీ పెళ్లి చేసుకోలేదు. దాంతో భార్య మీద ప్రేమున్న భర్తగా చరిత్రలో నిలిచి పోయాడు.

జోగారావ్‌కు బాబ్జి అనే కొడుకు చంద్రిక అనే కూతురు వున్నారు. మన దేశంలోకి... కరోనా ఎంటర్ కాక ముందు, అంటే రెండేళ్ళ క్రితం, చంద్రికను మన కథలో మెయిన్ క్యారెక్టర్ అయిన గోకుల్‌కు ఇచ్చి కట్టబెట్టాడు.

ఇక బాబ్జీకి పెళ్లి వయసు వచ్చి పోతున్నా పెళ్లి చేస్కోలేదు. నచ్చిన పిల్ల దొరకలేదో... పెళ్లి చేసుకుంటే జీవితాంతం నరకం అనుభవించాల్సి ఉంటుందని, తెలివిగా ముందుగానే తెల్సు కున్నాడేమో బ్యాచలర్‌గా స్థిరపడి పోయాడు.


ఇకపోతే చంద్రిక, గోకుల్ ఒకే ఊళ్ళో ఉండడంతో ప్రతి వీకెండుకి ఓసారి వచ్చి జోగారావూ, బాబ్జీని కల్సి పోతుంటారు.

ఇలా వచ్చిన ఓసారి గోకుల్, చంద్రికల సమక్షంలో నాన్న కొడుకులైన జోగారావ్, బాబ్జి ఏదో విషయం మీద పిచ్చ గొడవ పడతారు.

ఆ గొడవ ఎంత వరకు వెళ్ళిందంటే... బాబ్జి ఇంట్లో నుండి వెళ్ళిపోతూ 'నీ అంతు చూస్తా!' అని జోగారావుని ఆవేశంగా అనే వరకు.

ఉద్యోగం చేయడం కంటే బిజినెస్ చేస్తేనే కోట్ల రూపాయలు వెనకేసుకోవచ్చని అనుకునే గోకుల్... అనుభవం లేకుండా ఓ బిజినెస్ చేశాడు. అది వికటించడంతో నడుములోతు వరకు అప్పుల ఊబిలో మునిగివున్నాడు.

ఇప్పుడు తన అప్పులు తీరాలంటే... ఒక దుర్మార్గం పని చేయాలని డిసైడ్ చేసుకున్నాడు గోకుల్. అదేంటంటే తన మామ జోగారావ్‌ని ఈ సందర్భంగా మర్డర్ చేయించడం.




అదికాని వర్కవుట్ ఐతే కన్వీనియెంట్‌గా ఆ మర్డర్ బాబ్జి అకౌంట్‌లో పడిపోతుంది. దాంతో బాబ్జి జైలుకు వెళ్ళిపోతే తన మామ చేసే బిజినెస్‌ని తను హస్తగతం చేసుకుని మిగిలిన శేష జీవితాన్ని అప్పుల రహిత జీవితంగా గడపొచ్చని శ్రీ గోకుల్ వారి ప్లాన్.

"బాబ్జి అన్నంత పని చేస్తాడేమోనని నాకు డౌట్‌గా వుంది." అని గోకుల్ అంటే...

"ఔను! వాడికి ఆవేశం ఎక్కువ... నాన్నని ఏమైనా చేస్తాడేమోనని... నాకూ టెన్షన్‌గా వుంది!" అంది చంద్రిక.

చంద్రిక అన్న ఆ మాటతో... తన ప్లాన్ తిరుగులేదని, పరుగున వడ్డీ వ్యాపారి రత్తయ్య దగ్గరకు వెళ్లి, పది రూపాయల వడ్డీకి ఐదు లక్షలు తీసుకున్నాడు గోకుల్.

ఆ దరిమిలా ప్రొఫెషనల్ కిల్లర్ దేవదాసు దగ్గరకు వెళ్లి తన మామ జోగారావుని చంపమని అడ్వాన్స్‌గా ఐదు లక్షలు ఇచ్చీ మిగతాది పని అయ్యాక ఇస్తానని చెప్పాడు గోకుల్.

తన ప్లాన్‌గానీ అనుకున్నది అనుకున్నట్టుగా సక్సెస్ ఐతే... రాబోయే రోజుల్లో తన లైఫ్ స్టైల్ ఎలా వుంటుందో తలచుకుంటూ... హ్యాపీగా వున్నాడు గోకుల్.

ఇంతలో గోకుల్‌కు పిడుగు లాంటి లేదా మింగుడు పడని బ్రేకింగ్ న్యూస్ తెల్సింది.

అది ఏంటంటే...హార్ట్ ఎటాక్‌తో జోగారావ్ పరంపదించాడని.

జోగారావ్‌ది సహజ మరణం కాబట్టి, బాబ్జి మీద ఎలాంటి నింద ఉండదు. పైగా ఇకనుండి జోగారావ్ బిజినెస్ వ్యవహారాలు బాబ్జి స్వంతం.

జోగారావ్‌ని ప్రొఫెషనల్ కిల్లర్ దేవదాసు చంపలేదు కాబట్టి ఐదు లక్షల డబ్బు వెనక్కి ఇవ్వమని గోకుల్ అడిగాడు.


దానికి దేవదాసు – 'నథింగ్ డూయింగ్' అనడమే కాకుండా మరీ ఎక్కువ మాట్లాడితే ఈ విషయాన్ని నీ భార్యతోనూ, నీ బామర్ది బాబ్జీతోనూ చెబుతానని బెదిరించాడు. దాంతో సైలెంట్ అయిపోయాడు గోకుల్.

కొన్ని రోజుల తర్వాత అప్పులిచ్చినవాళ్ళు వాళ్ళ అప్పులు తీర్చమని గోకుల్‌ని గయ్యాళి పెళ్ళాంలా పీడించడం మొదలుపెట్టారు.

ముఖ్యంగా రత్తయ్య టార్చర్ పోలీసుల థర్డ్ డిగ్రీలా వుంది. దాంతో కిల్లర్ దేవదాసుని కల్సి ఒక డీల్ కుదుర్చుకున్నాడు. అదేంటంటే జోగారావుని చంపడానికి ఇచ్చిన డబ్బు వాపసు ఇవ్వక పోయినా ఫర్వాలేదు గానీ రత్తయ్యను లేపేయమని. దానికి దేవదాసు సానుకూలంగా స్పందించాడు.


దీంతో గోకుల్ తన ఇంటికి వెళ్లి చాలా రోజుల తర్వాత స్లీపింగ్ టాబ్లెట్ మింగకుండా ప్రస్తుతానికి ప్రశాంతంగా నిద్రపోయాడు.

# బాలి కార్టూన్‌కి క్యాప్షన్




ప్రఖ్యాత చిత్రకారులు, కార్టూనిస్టు శ్రీ బాలిగారు గీసిన ఒక బొమ్మ ఇక్కడ ఇస్తున్నాం.
ఈ బొమ్మకి తగ్గట్టు... నవ్వొచ్చేట్లు క్యాప్షన్ రాసి పంపండి. ఉత్తమ క్యాప్షన్‌కి బాలి గారి కార్టూన్ పుస్తకం ఉచితం! బాగుండే కొన్ని క్యాప్షన్లు సాధారణ ప్రచురణగా ప్రచురించబడతాయి.
**నిబంధన:** ఒక డైలాగ్ మాత్రమే ఉండాలి.
నవ్వు వచ్చే విధంగా రాయాలన్నది ముఖ్య గమనిక!
ఔత్సాహికులైన వర్ధమాన కార్టూనిస్టులకు ఇది ఉపయోగ పడుతుంది!
మీ క్యాప్షన్‌లు చేరవలసిన ఆఖరి తేదీ:
**అక్టోబర్,20.**
కింది వాట్సాప్ నెంబరుకు గానీ ఈమెయిల్‌కు గాని మీ క్యాప్షన్ పంపవచ్చును.
**నెంబరు-9849630637**, email: **hasyanandam.mag@gmail.com**.

## ఉత్తరం రాస్కో!... దక్షిణ(ం) తీస్కో!!






హాస్యానందం సౌజన్యంతో
**శ్రీ బాబు కొయిలాడ గారు, తమ తండ్రి శ్రీ కొయిలాడ వెంకునాయుడు గారి పేరిట ఈ ఉత్తరాల పోటీ నిర్వహిస్తున్నారు.**


మనం ఎన్నో రకాల ఉత్తరాలు చూస్తుంటాం!... రాస్తుంటాం!... అయితే అందులో విషయం కాస్త సీరియస్‌గానో... సమాచారం కోసమో అయిఉంటుంది. మనమిప్పుడు ఎలా జాబు (ఉత్తరం) రాస్తే 'నవ్వు' వస్తుందో అలాంటి ఉత్తరాలు రాసి ***నవ్వును రాజేద్దాం! బహుమతిని కొట్టేద్దాం!***
ఒక పేజీకి మించకుండా ఉత్తరాలు రాసి హాస్యానందం ఈ మెయిల్‌కి పంపండి!


ఒకో ఉత్తరానికి **500 రూపాయల** చొప్పున **10 ఉత్తరాలకి** బహుమతితో పాటు ప్రశంసాపత్రం! సాధారణ ప్రచురణకై ఎంపిక చేసిన 10 ఉత్తరాల రచయిత(త్రు)లకు ఒక సంవత్సరం పాటు హాస్యానందం ఉచితం!

మీ ఉత్తరాలు పోస్ట్ చేయాల్సిన చివరాఖరి తేదీ
**20, అక్టోబర్, 2022.**
పోస్ట్ చేయాల్సింది ఈ మెయిల్‌కి–
**hasyanandampoteelu@gmail.com**


# మినీ హాస్యకథల పోటీలో విజేతలకు బహుమతి ప్రదానోత్సవం

శ్రీ గుదిబండి వెంకటరెడ్డి సౌజన్యంతో హాస్యానందం నిర్వహించిన మినీహాస్య కథల పోటీలో గెలుపొందినవారికి బహుమతి ప్రదానోత్సవం హైదరాబాద్‌లో డాక్టర్ కె.వి.రమణాచారిగారి క్యాంప్ ఆఫీస్‌లో, సెప్టెంబర్ 18 న జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథులుగా– డాక్టర్ కె.వి. రమణాచారిగారు, శ్రీ సుధామ, శ్రీ లంక లక్ష్మీనారాయణ, డా॥చిల్లా రాజశేఖర రెడ్డి, డా॥ సుదర్శనం, శ్రీగుదిబండి వెంకటరెడ్డి, శ్రీ పి.రాము, శ్రీ కె.వి.వి.సత్యనారాయణ, శ్రీ పెద్దూరి వెంకటదాస్ విచ్చేశారు. ఈ సభలో శ్రీ సుధామగారు కూర్పు చేసిన 'పదానందం' గళ్ళనుడికట్టు పుస్తకాన్ని డాక్టర్ కె.వి.రమణాచారి గారు ఆవిష్కరించారు.



శ్రీమతి & డా॥ వసుంధర


శ్రీ వడ్లమన్నాటి గంగాధర్



శ్రీమతి రాధాహిమబిందు



శ్రీ కట్టా రాంబాబు



పదానందం పుస్తకావిష్కరణ


శ్రీమతి తెలికచెర్ల విజయలక్ష్మి





నవ్వు
జువ్వలు


మామగారు... మేమంటే ఎంత ప్రేమ మీకు. పండక్కి ఇంత గొప్ప కానుకలు ఇచ్చినందుకు మీకు చాలా చాలా థాంక్స్..!
FACE MASKS
SANITIZER


దీపావళి మందులు కాల్చడం వలన సిటీలో పెరిగిన వాతావరణ కాలుష్యం తగ్గేవరకు మా మకాం ఇక్కడే గురూ!


ఈ ఒక్క బాంబు కాల్చి నా ముచ్చట తీర్చు బావా..


దాన్ని కాల్చడానికి ఇంత బిల్డప్ అవసరమా... అక్కా...


బావా... ఆ థౌజండ్‌వాలాలు, బాంబులు.... నాకోసం తెచ్చుకున్నా. నీకోసం కాదు.

# ఫ్లాట్‌లో పాట్లు



నల్లపాటి సురేంద్ర,
9490792553

**"ఏవండీ!" అన్న స్వప్న గావు కేకతో గాఢ నిద్రలో ఉన్న సూర్య ఉలిక్కిపడి లేచాడు.**

**"నాకు టెన్షన్‌గా ఉంది గృహప్రవేశానికి వారం మాత్రమే ఉంది. మీలో ఏ చలనం లేదు!" అంటూ ఏడుపు అందుకుంది.**

"పసుపు. కుంకుమ, తమలపాకులు, వక్కలు,అరటి గెల, అగర వత్తులు, సాంబ్రాణి, నువ్వులనూనె రెండు కిలోలు, ఒత్తుల కట్ట, తెల్ల గుడ్డ ముక్క, వరిధాన్యము, విస్తళ్ళు, దేవుళ్ళ పటములు, పూల మాలలు, పూజాబియ్యము, కొబ్బరి కాయలు... అన్నీ సిద్ధం చేశాను కదా!" నవ్వుతూ అన్నాడు సూర్య.

"అంతేనా!" అని కోపంగా చూసింది స్వప్న!


"నాకు అర్థం అయింది బంగారం!... నీకు కావాల్సింది బంగారమే కదా! నువు ఆందోళన పడకు... డబ్బులు ఊరికే రావు అని పదం నేను వాడను... ఏడు వారాలు నగలు డూప్లికేట్ చేయించాను."

ఉగ్రరూపంగా చూసింది స్వప్న.

"ఏయ్! జోక్ చేశా! రేపు మీ అమ్మ వస్తుంది కదా! నచ్చింది కొనుక్కో!"

"మీరు గృహ ప్రవేశానికి కావాల్సిన ప్రధానమైంది మర్చిపోతున్నారు."

"ఓ చిల్లరి నాణేలా?... నేను చిన్నప్పటి నుండి పది పైసలు ఇరవై పైసలు దాచాను. అవి ఇచ్చేస్తాను!"




"ఓరి నీ చిల్లరి....." అని స్వప్న బూతులు అందుకుంటుంటే....

"ఆపేయ్! ఆపేయ్!! ఇప్పుడు నేను చెపుతా కదా అంటూ... బిల్వ పత్రం, తులసి దళం, ఎండు పుల్లలు, జాజికాయ, జాపత్రి , లవంగాలు, నవరత్నాలు...ఇంకేం ఉన్నాయి చెప్పు... ఆc!.... ఇప్పుడు గుర్తు వచ్చింది... ఇటుకులు, ఇసుక!"

"భర్తను ఇటుకతో కొడితే కేస్ ఉండదు అంటా మీకు తెలుసా?" అంది స్వప్న.

"అమ్మో! ఇక నా వల్ల కాదు! నువ్వే చెప్పేయ్..." అంటూ ఓటమి అంగీకరించాడు సూర్య.

"గృహప్రవేశానికి కావల్సింది ముఖ్యంగా ఆవు!"

"ఓష్! అంతేనా!! నేను ఇంకా ఏదో అనుకున్నా... ఇప్పుడే వెళ్లి ఆర్డర్ ఇచ్చి వస్తా!" అంటూ హడావిడిగా బయటకెళ్ళి పోయాడు.

'ఆర్డర్ ఇవ్వడం ఏమిటి? ఈయన ఏమి అనుకున్నారో ఏం తీసుకొస్తారో...' అనుకుంటుండగానే...

ఫోన్ మోగింది...

"స్వప్న ఆవు నెయ్యి అయిదు కిలోలు, ఆవు పెరుగు పది ప్యాకెట్లు, ఆవుపాలు 20 ప్యాకెట్లు... ఆర్డర్ చేశా! గేదె పాలు వద్దు కదా!"

"గాడిద!...."

"ఏమిటి గాడిద పాలా?"

నేను మిమ్మల్నే అంటున్నా గాడిద అని..."

సూర్యకి అప్పటికే అర్థం అయ్యి... "చాలు చాలు ఆపేయ్!"

నూతన గృహప్రవేశానికి ఆవు దూడ ఉండాలి. మీ కంగారు కంటికి ఎప్పుడు కనిపించలేదా?"

"ఓ నిజమే కదా! ఆ ముక్క చెప్పచ్చు కదా!"

"నాకు ఇప్పుడే తెల్సింది... మీరు పెద్ద జాతి రత్నం అని!"

"సరే సరే... వారం ఉంది కదా! ఈ రోజే వాళ్ళతో మాట్లాడి వస్తా... నువు కంగారు పడవద్దు! నన్ను బంగారంగా తిట్టవద్దు!"

"అబ్బో! ముందు మీరు పని చూడండి."

ముందుగా సూర్య నెట్‌లో వెతికాడు... గృహప్రవేశానికి ఆవు కావాలని.

ఫలితం లేకపోవడంతో ఆ మహా నగరం మొత్తం తిరిగాడు.

ఎట్టకేలకు సూర్య బాధ ఫలించి ఒక రైతు దగ్గరకి చేరుకున్నాడు.

"మా ఆవుకి శిక్షణ ఇచ్చాము. కరెక్ట్ సమయానికి మీ ఇంటిలోకి అడుగు పెడుతుంది... పెట్టగానే ఆవు పేడ వేస్తుంది... దూడ కూడా చలాకీగా మీ నూతన గృహం మొత్తం తిరుగుతుంది." అన్నాడా రైతు.

"ఇదే ఇదే నాకు కావాల్సింది!" అంటూ ఆ రోజు రావడానికి ఎంత అని అడిగాడు.

"ఇరవై వేలు అండీ!" అంటూ ఆ రైతు

మామూలుగా చెప్పగానే ...

"బాబూ! నేను అడిగింది ఆవును కొనడానికి కాదు... ఒక పూటకి కావాలి!"

"అబ్బో! మా ఆవును ఇరవై వేలుకి ఇచ్చే స్తామా? వాటి ఖరీదు రెండు లచ్చలు!"

ఆ రైతు మాటలకు గుండె జారినట్లు అని పించినా మళ్ళీ స్వప్న దగ్గర చివాట్లు తినాల్సి వస్తుందని...

"తగ్గించవయ్యా!...మరీ ఇరవై అయితే ఎలా ఓ పదో పదిహేను తీసుకో! అన్నాడు సూర్య బ్రతిమాలుతూ.

"అలా అయితే ఒక పని చేయండి! ఆవును దూడను మీరు పట్టుకు వెళ్లి గృహప్రవేశం పూర్తయిన తర్వాత తీసుకు వచ్చేయండి."

"చాలా వెటకారంగా ఉంది నీకు... ఆగు! నా భార్యకి చెబుతా" అంటూ... స్వప్నకి ఫోన్ చేస్తే-

"ఓ ఇరవై వేలే కదా ఇచ్చేయండి!"

"అది నా అర జీతం!... నీకు కానీ మతి పోయిందా?"

"సరే మీ ఇష్టం నాకు ఆవు మాత్రం కంప ల్సరీ!" హుకుం జారీ చేసింది స్వప్న!

ఆ రైతును వదిలేసి మరొక రైతు దగ్గరకి వెళ్ళాడు సూర్య.

"ఆవు ఉంది కానీ దూడ లేదు!" అన్నాడు.

"అవునా!" అంటూ... భార్యకి చెప్తే-

"అమ్మో! అమ్మో!! ఆవు ఒకటే రాకూడదు! దూడ కూడా ఉండాలి." అంది స్వప్న.

"సరే! సరే!!... ఆవేశ పడకు దూడ ఉన్నదే తెస్తా!" అన్నాడు సూర్య.

ఆ రోజు అలా గడిచింది.

తెల్లారే స్వప్న రాగం మొదలు పెట్టింది...

"ఎక్కడ పనులు అక్కడే ఉన్నాయి! భగవం తుడా..." అంటూ పెద్ద కూని రాగం తీసింది.


"ఏమైంది స్వప్న!"


"మీరు బాగా నిద్ర పోండి! నా పాట్లు నేను పడుతా!"

"భోజనాలు ఏర్పాట్లు గురించా నీ అలకా?"

"మీకు ఎప్పుడు తిండి గోలే!... భోజనాలు మా నాన్న ఆర్డర్ చేశారు. ఫోటోలు మా తమ్ముడు చూసుకుంటాడు...శుభలేఖలు బంధువులు అందరికీ వాట్స్ ఆప్ చేసే సాను... అందరూ అన్ని పనులు చూసు కుంటున్నారు."

"అంటే... నేనేనా ఏ పని చేయిడం లేదని నీ ఆవేదన!"






"ఆలస్యం అయిన బాగానే కనిపెట్టారు... ఒక పని చేస్తా... మీకు ఆవు వేషం వేస్తా! బాగుంటుంది."

"వద్దులే! నేనే ఏదో విధంగా ఆఫీస్ మానేసి అదే పనిలో ఉంటా!..." అంటూ మళ్ళీ ప్రయాణం మొదలుపెట్టాడు.

వెళ్ళిన పది నిమిషాలలో పని అయి పోయింది.

"ఏమిటి నల్ల ఆవా?... అమ్మో! అమ్మో!! తెల్లటి సౌందర్యవంతమైన ఇంటికి నల్లటి ఆవునా? మతి కానీ పోయిందా మీకు!" అని ఫోన్‌లో తిట్లు నాన్ స్టాప్ న్యూస్‌లా రావడంతో విరక్తిగా చేసేది లేక... "సరే తెల్ల ఆవునే తెస్తా!" అని చెప్పాడు హామీ ఇచ్చాడు సూర్య.

మరో రైతుని కలిసాడు.

"అయిదు వేలు మాత్రమే!" అనగానే ఎగిరి గంతులేసాడు సూర్య.

"వ్యాన్ మీరే తెచ్చుకోవాలి! ఆవుతో నేను మా ఆవిడ లచ్చి, మా అమ్మ సుందరమ్మ, మా పాప కల్పవల్లి, కొడుకు కైలాస్, మా అత్త మున్నెమ్మ, మా మామ ఓబులేసు, మా చెల్లి జేజమ్మ, మా తమ్ముడు ఎంకటేశు, మా అన్న సిరయ్య, వాళ్ళ భార్యలు వాళ్ళ పిల్లలు... అందరం వస్తాం!... టిఫిన్‌లు భోజనాలు స్నాక్స్ అన్ని మీవే!" కండిషన్ చెప్పాడా మహా నగరంలో బతకనేర్చిన రైతు.

"ఇంత మంది ఎందుకు?" అని ఆశ్చర్యంగా అడిగాడు సూర్య.

"మా ఇంటి లక్ష్మి ఏ ఇబ్బందీ లేకుండా చూసుకోవాలి కదా!"

బుర్ర తిరిగింది సూర్యకి 'వీళ్ళ కుటుంబాన్ని మొత్తం తీసుకెళ్తే మా ఇంటి గృహప్రవేశం కాదు... వారి గృహప్రవేశానికి మేము వచ్చి నట్లు ఉంటుంది' అని భావించి...




"నేను మళ్ళీ చెప్తా!" అని వచ్చేశాడు.

చివర రోజు తిట్ల వర్షం కురుస్తుంది స్వప్న నుండి...

"నా ప్రయత్నం నేను చేస్తున్నా..." సూర్య చెబుతూనే ఉన్నాడు.

"బంధువులంతా వచ్చేస్తున్నారు... ఇంకొక పన్నెండు గంటలు మాత్రమే ఉంది... మీరేం చేస్తారో నాకు తెలియదు! ఆవు రావాల్సిందే!"

అంటూ కొసమెరుపుగా... "మీరు రాక పోయినా పరవాలేదు ఆవు మాత్రం ఉండాలి!" అంది స్వప్న గట్టిగా.

"అమ్మో బాబోయ్!" అనుకుంటూ బయల్దే రాడు సూర్య.

"అయిదు వేలే! వ్యాన్ కూడా మాదే!" ఆ మాట వినబడగానే శరీరంలో పేరుకు పోయిన కొవ్వు మొత్తం దిగిపోయినట్లు అనిపించింది.

స్వప్నకి ఫోన్ చేసి చెప్పాడు.

"సమయం అయిపోతుంది తొందరగా రండి!"

"సరే సరే!" అంటూ ఫోన్ కట్ చేశాడు.

ఆ రైతుకు అయిదు వేలు ఇచ్చి-"తొందరగా రండి!" అని చెప్పి ఆ ఆవును దూడను వ్యాన్ ఎక్కించాడు.

సమయం అయిపోతూ ఉంది అని టెన్షన్ పట్టుకుంది సూర్యకు, వ్యాన్ కరెక్ట్‌గా రాయల్ అపార్ట్మెంట్ దగ్గర ఆగింది.

"ఇదిగో పెద్దాయన!... ఆవును అదిగో కనిపిస్తుంది కదా ఆ పదో అంతస్తులోకి తీసు కెళ్లాలి." అన్నాడు సూర్య.

స్వప్న ఫోన్ చేసింది.

"నేను దగ్గరలోనే ఉన్నాను." అని చెప్పి,

లాభం లేదు అనుకుని ఫోన్ స్విచ్చాఫ్ చేశాడు సూర్య.

"ఏమిటి బాబు! పదో అంతస్తులోకా?... ఇంకా నయం ఇరవై అనలేదు... మీరు ఇచ్చే అయిదువేలుకి కేవలం కిందకి మాత్రమే!" అని చెప్పి... డ్రైవర్‌తో– "పద! పద!!" అంటూ బండి తిప్పమన్నాడు ఆ రైతు.

"ఆ ముక్క మీరు ముందు చెప్పాలి కదా!" అంటూ వాదించాడు సూర్య.

రైతు ససేమిరా ఒప్పుకోలేదు.

"ఇంకో మూడు వేలు ఇస్తాను!" అనగానే...

"ఆవు పది అంతస్తులు ఎక్కితే ఏమవుతుందో తెలుసా?... తర్వాత ఏమైనా అయితే ఎవరు భరిస్తారు?" అంటూ చెప్పి వ్యాన్ ఎక్కేసాడు రైతు.

వ్యాన్ వెనకాలే పరుగెత్తాడు సూర్య.

"మొత్తం పది ఇస్తాను."

"ఒక్కొక్క అంతస్తుకు అయిదు వేలు!" అని చెప్పాడు రైతు.

కంగుతిన్నాడు సూర్య.

"అంటే మొత్తం యాభై వేలు!" సమయం లేదు మరేం చేస్తాం అంటూ...

"సరే... రా!" అన్నాడు సూర్య.

"ఇప్పుడే ఫోన్ పే చేయండి!" అన్నాడు రైతు.

"నా మీద నమ్మకం లేదా?!"

"లేదు!" అని రైతు సూటిగా చెప్పాడు.

ఇలా ఫోన్ ఆన్ చేశాడో లేదో ఫోన్ రింగ్ అయింది.




వచ్చిన ఫోన్ కట్ చేస్తూ– "ఇదిగో తాత! ఫోన్ పే నంబర్ చెప్పు!"

తన సంచిలో ఉన్న స్కాన్ పేపర్ తీసి దీనికి చేయండి బాబు అన్నాడు ఆ రైతు.

సూర్య సరే అని స్కాన్ చేసి యభై వేలు పంపాడు.

"పదా టైం అవుతుంది!"

"ఆగు బాబు! మా బాబుకి ఫోన్ చేయాలి!" అని చెప్పి, తన సంచిలో ఉన్న ఫోన్ తీసి వాట్స్ ఆప్ కాల్ చేసాడు.

ఫోన్ ఎత్తలేదు కాసేపు... "ఉండండి! మా వాడు అమిరికాలో ఉంటాడు... ఇప్పుడు వాడు పడుకునే సమయం!"

"అయ్యో! టైం అయిపోతుంది..." అంటూ కంగారు పడ్డాడు సూర్య.

"రేయ్ చిన్నా! ఇద్దో సార్ వారు యాభై ఏల్లు పంపినారు వచ్చినాయా?"

"ఆ వచ్చింది వచ్చింది!" అనగానే...

వ్యాన్ అపార్ట్మెంట్‌కి బయల్దేరింది...

కంగారు కంగారుగా ఆవును దూడను పది అంతస్తులు ఎక్కించాడు సూర్య.

అప్పటికే గృహ ప్రవేశం అయిపోవడంతో షాక్ కొట్టినట్లయింది.

ఎదురుగా మరో ఆవు, దూడతో తొలుత ఇరవై వేలు చెప్పిన వ్యక్తి ఉండడంతో ఇంకో షాక్ కొట్టినట్లు అయింది సూర్యకి.


"ఆవు దొరికింది అని మీకు ఎన్నిసార్లు ఫోన్ చేసిన మీ ఫోన్ స్విచ్చాఫ్ వచ్చింది. చివరికి మా తమ్ముడు సహాయంతో ఆవు రాక, మా అమ్మ నాన్న అడుగుతో గృహప్రవేశం పూర్తి అయింది." అంది స్వప్న చుర చురా చూస్తూ.

"ఏవండీ! ఆ రైతు సమయానికి చాలా వేగంగా ఆవును తీసుకువచ్చాడు కాబట్టి సరి పోయింది అతనికి యాభై వేలు ఇచ్చి పంపిం చేయండి."


"అదేంటి ఇరవై వేలే కదా... అని అంటుం డగానే... స్వప్న సూర్య సెల్ తీసుకుని ఆ రైతుకి క్షణంలో యాభై వేలు ఫోన్ పే చేసేసింది.

రైతులు ఇద్దరు చకా చకా వెళ్ళిపోయారు.

అందరూ ఆనందంగా ఉంటే... సూర్య మాత్రం ఎవరికీ తన బాధను చెప్పలేక భోరున విలపిస్తూ కూర్చున్నాడు.



# గీత గోవిందం



బుద్ధవరపు కామేశ్వరరావు,
98480 47322

**"ఏమే గీతా! నీ పెళ్లికి రాలేకపోయాను. మూడేళ్ల తరువాత ఇప్పటికి రావడం కుదిరింది. సరేకానీ బావగారు, అదే మీ వారు గోవింద్ గారు ఎలాంటి వారు? ఎలా ఉంది నీ సంసార జీవితం?" స్నేహితురాల్ని అడిగింది సంగీత, ప్లేటులో పెట్టిన జంతికలను నిశబ్ధంగా నములుతూ.**

"ఏం చెప్పమంటావే? మూడు మంచి స్వరాలు, ఆరు అపస్వరాలుగా సాగుతోంది" నిర్లిప్తంగా చెప్పింది గీత, జంతికలను పరపరలాడిస్తూ.

"ఏం జరిగిందే?" జంతికల పళ్లెం తన వైపు లాక్కొని అడిగింది సంగీత.

"నాకు కాపురానికి వచ్చే వరకూ తెలియదే, ఈయనకు పాటల పిచ్చి ఉందని! ఆ తర్వాతే తెలిసింది, అది పరాకాష్టకు చేరిందని. ఎలాగంటే, ఓ సారి గోవింద్ వాళ్ళ మేనత్త కొడుకు పెళ్లికి వెళ్లాము. ఆ రోజున ఆ నూతన దంపతులను విడిదిలోకి తీసుకుని వస్తున్నారు. ఈయన ఊరుకోకుండా... 'కొత్త పెళ్ళి కూతురా రా రా...' అంటూ సుమంగళి సినిమాలో పాట ఎత్తుకున్నారు. అంతే వెంటనే ఇరుపక్షాల పెళ్లివారూ ఏకమాటాడుకుని ఉమ్మడిగా ఈయనను చుట్టుముట్టి గదిలోకి తీసుకెళ్లి కుమ్మేసారు!" చెప్పింది గీత.

"అదేంటే! అది సందర్భోచితమైన పాటే కదా? కొంపదీసి ఏదైనా అపస్వరం పాడేరా?" అమాయకంగా అడిగింది సంగీత.

"స్వరాలే కాదు, పదాలు కూడా మార్చేసారే బాబూ!... కొత్త పెళ్ళి కూతురా రా రా, నీ కుడికాలు ముందు మోపి రారా...అని పాడటానికి బదులు... "కొత్త పెళ్ళి కూతురా రా రా, నీ కుడికాలు ముం...మోపి రారా... అక్కడ 'దు' బదులు 'ద' అని పరమ ఛండాలంగా పాడారు మరి, అందుకే ఆ కుమ్ముడు కార్యక్రమం!" ఆ సంఘటన తలుచు కుంటూ చెప్పింది గీత బాధగా!

"రామ రామా!"

గీత డబ్బాలోని జంతికలు కొన్ని పళ్లెంలో వేసింది.

"పోనీ ఆ తర్వాత అయినా తన పద్ధతి మార్చుకున్నారా?" ఆశక్తిగా అడిగింది.

"ఏం మార్చుకోలేదు. రెండు సంవత్సరాల క్రితం కూడా, ఇలాగే రాఖీ పండుగ రోజున రాఖీ కట్టడానికి ఈయన పై ఆఫీసర్‌గా కొత్తగా చేరిన ఓ అమ్మాయి వచ్చింది. ఆ కట్టుబడి కార్యక్రమం పూర్తి అయిన తర్వాత ఈయన ఉబ్బిపోయి...

"మల్లెతీగకు పందిరివోలె, మసక చీకటిలో వెన్నెల వోలె, నీ పాదం మీద పుట్టుమచ్చనై చెల్లెమ్మా..." అని పాడారు.

వెంటనే ఆ అమ్మాయి కూడా– "నా ఒంటినిండా టాటూలేగా అన్నయ్య, ఇంక పుట్టుమచ్చకి ఖాళీ ఏదిర అన్నయ్యా!..." అని అదే బాణీలో బదులిచ్చిందే ఒళ్ళంతా టాటూలుతో ఉన్న ఆ పిల్ల" చెప్పింది గీత.

"బాగుందే. అయితే బావగారికి ఆఫీసులో గంతకు తగ్గ బొంత దొరికిందన్నమాట!" మళ్లీ జంతికలకు పనిచెపుతూ అంది సంగీత.

"భలేదానివే, అసలు కథ ఆ తర్వాతే జరిగింది. ఆ పాట పల్లవి పూర్తవ్వగానే ఆ అమ్మాయి ఉగ్రరూపం దాల్చి– "రేపు ఆఫీసుకు రా! నీ అంతు చూస్తా!" అని ఈయన మీద ఫైరైపోయింది. అఫ్ కోర్స్ ఆ తర్వాత ఆ అమ్మాయికి సర్ది చెప్పి పంపించాననుకో!"

"ఇంతకీ ఏం తప్పు పాడారే, అది చెప్పు!"

"పల్లవిలో ఆఖరి పాదంలో 'తోడబుట్టిన ఋణం తీర్చుకుంటానే చెల్లెమ్మా' అని పాడటానికి బదులు, తొడగొట్టిన ఋణం తీర్చుకుంటానే చెల్లెమ్మా.... అని పాడారే వస్తున్న నవ్వును ఆపు కుంటూ, జంతికల ప్లేట్ తన వైపు లాక్కుని చెప్పింది గీత.

"అయితే ఆ దెబ్బకు గోవింద్ బావగారు తన బాణీ మార్చేసి ఉంటారు... ఔనా!"

"కాదే తల్లీ, ఆ తర్వాత రోజుల్లో పాటలకు తన అభినయం కూడా జోడించి పాడడం మొదలెట్టారు. అది ఎలాగంటే... కిందటేదాది ఒక రోజు అత్యవసరంగా ఓ ఐటమ్ కావాల్సి వచ్చి, ఈయనను అది తెమ్మని మా పక్కింటి పరిమళ దగ్గరకు పంపించాను... ఈయన వెళ్లి వాళ్ళ



తలుపు తట్టగానే ఆమె బయటకు వచ్చి–

'గోవింద్ గారా ! ఏం కావాలి ? ఎందుకు వచ్చారు?' అని అడిగిందిట.

ఈయన సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ... 'ఎందుకంటే ఏమి చెప్పను? అందుకేననీ ఎలా చెప్పను' అంటూ గాత్రం మొదలెట్టారుట. అసలే అనుమానపు పీనుగ అయిన వాళ్లా యన, ఈయన్ని రెక్క పట్టుకుని లోపలికి తీసు కుని వెళ్లి ఉతకడం మొదలెట్టబోయాట్ట. ఈ లోగా ఈయన పెట్టిన చావు కూతలు వినబడి నేను అక్కడకి వెళ్లి ఏదో సర్దిచెప్పి తీసుకొచ్చేనే తల్లీ!" జంతికల ప్లేట్ సంగీత వైపు జరుపుతూ చెప్పింది గీత.

"అంత సిగ్గు పడే పని ఆయనకు ఏం చెప్పావే?" అనుమానంగా అడిగింది సంగీత.

"ఏమీ లేదే ! మా చంటాడికి డైపర్లు అయి పోతే, ఆ పరిమళ వాళ్ళ పిల్లాడిది కూడా సేమ్ సైజు కదా అని ఒకటి తెమ్మని పంపించా!" అసలు విషయం చెప్పింది గీత.

"సరేకానీ, మరి ఆయన 'గీతా'నికి ఏదైనా 'తాళం' వేసే చర్యలు చేపట్టేవా?" ఖాళీ ప్లేటును గీత వైపు తోస్తూ అడిగింది సంగీత.

"మనం కథలలో చదివినట్లే, రివర్స్ సింగింగ్ మొదలెట్టానే. ఎలాగంటే, ఓ రోజు వంటింట్లో పనిచేసుకుంటూ ఏదో కూనిరాగం తీసాను. వెంటనే తననే పిలుస్తున్నానేమో అనుకున్న ఈయన 'నీవేనా నను పిలిచినది, నీవేనా నను తలచినది' అంటూ లోపలికి వచ్చారు. చిర్రెత్తిపోయిన నేను 'నేను కాదు రోయ్ నిను పిలిచినది, నేను కాదురోయ్ నిను తలచినది' అని పాడేటప్పటికి వెంటనే మూతి, పంచె రెండూ ముడిచి పారిపోయారు" డబ్బా లోని ఆఖరి విడత జంతికలు ప్లేటులో పోస్తూ, చెప్పింది గీత.

"ఒహో బావగార్ని అలా దారిలో పెట్టేవన్న మాట. బాగుంది, తర్వాత?" ప్లేట్ మీద దాడి చేస్తూ అడిగింది సంగీత.

"ఔనే! కానీ దారిలోకి వచ్చింది మాత్రం అప్పుడు కాదు. ఓ సారి ఆఫీసుకు బయలు దేరుతూ...

"వస్తా వెళ్లొస్తా..." అని పాడగానే,


నేను– "మళ్లెప్పుడొస్తా?' అనగానే...


ఆయన 'రేపు సందేళకొస్తా' అని పాడారు.

వెంటనే– 'అంటే ఈ సాయంత్రం రారా? ఎక్కడుంటారు?... ఏదైనా సెకండ్ సెటప్ పెట్టారా?" అని దులిపేసాను.

పాపం వెంటనే 'ఏమీ లేదే బాబూ! ఏదో ఫ్లోలో అలా పాడేసానంతే' అంటూ కాళ్ళ బేరానికి వచ్చారు.

'అందుకే చివరిసారిగా చెబుతున్నా!... మీ పద్ధతైనా మార్చుకోండి! లేదా పాడడమైనా






మానుకోండి!' అనేసరికి...

'అలాగేలేవే! ఈ గొడవలన్నీ ఈ పాటలవల్లే కదా! సరే ఈ రోజు నుంచే మానేస్తాను!' అని ఆ రోజుతో పాటలకు జనగణమణ పాడేసారే....' ఓ రెండు జంతిక పలుకులు నోట్లో వేసుకుని చెప్పింది గీత.

"హమ్మయ్య! పోనీలేవే, రెండు కేజీల జంతి కలు ఖర్చు అయితే అయ్యాయి గానీ మొత్తం మీద గోవింద్ గారి గీతాల అలవాటు మాన్పించేసావన్నమాట!" ఆఖరి జంతికపలుకు నోట్లో వేసుకుని చెప్పింది సంగీత.

"ఏం ఆనందమే బాబూ! ఆ రోజు నుంచి ఆ అలవాటు నాకు అంటు కుంది!" నిర్లిప్తంగా చెప్పింది గీత.

"ఔనా? ఎలా?!..." ఖాళీ ప్లేట్ తడు ముతూ అడిగింది సంగీత.

"ఎలాగంటే, మచ్చుకు ఓ రెండు చెబుతాను విను!...." ప్లేట్‌లో మిగిలిన జంతిక ముక్క నోట్లో వేసుకుని...

"ప్రతిరోజూ సాయంత్రం వాడుకగా పూలు తెచ్చే ఈయన ఆ రోజు తేవక పోవడంతో... నేను– 'వాడుక మరచెదవేలా..." అని పాడే సరికి...

బిత్తరపోయిన ఆయన...

"ఈరోజు బాగా లేదు నా తలరాత, హడా విడిలో మరచిపోయా గీతా!" అని పాపం క్షమాపణ ధోరణిలో చెప్పారే.

అలాగే ఓ రోజు ఉదయం ఆయనకు బ్రేక్ ఫాస్ట్ కోసం వేడి వేడిగా ఓ వాయ ఇడ్లీ వేసి, ఓ అరడజను ఆయన ప్లేటులో వేసి, ఆయన కూర్చుని ఆవురావురని తింటూంటే ఎదురుగా కూర్చున్న నేను...

'కనులు తెరచినా నీ...వాయే... నే కనులు మూసినా నీ వాయే...' అని చేతులు తిప్పుతూ పాడేసరికి...

"అంటే నేను వాయలు వాయలు ఇడ్లీలు లాగించేస్తాననే కదా అలా అభినయం చేస్తూ పాడుతున్నావు?' అనేసరికి


"'అబ్బే కాదండీ! ఎందుకో ఆ పాట జ్ఞాపకం వచ్చింది! పాడాను!' అనేసరికి ఆయన...

"సరే! జరిగింది చాలు, ఇప్పటికైనా నీ పద్ధతి అయినా మార్చుకో లేకపోతే పాటలు పాడడం అయినా మానుకో!" అని నా డైలాగ్ నాకే రివర్స్‌లో అప్పచెప్పారే!" ఖాళీ జంతికల డబ్బా కింద పెడుతూ చెప్పింది గీత.

"సరేనే మరి జంతికలు కూడా అయిపోయి నట్టున్నాయి... ఇంకా కాసేపు ఇక్కడే ఉంటే మీ గీతగోవిందం అలవాటు నాకు అంటు కునేలా ఉంది. మరి వస్తా!" లేస్తూ చెప్పింది సంగీత.

"వస్తా వట్టిది పోతా వట్టిది ఆశ.." అంటూ పాడబోయి మధ్యలో ఆపి...'నిజమేనే ఈ అల వాటు నాకు పోయి, నీకు రాకుండా ఉండా లంటే మటుకు కొన్నాళ్లపాటు నువ్వు మా ఇంటికి రాకు! నేను మీ ఇంటికి రాను!..." ఖరాఖండిగా చెప్పింది గీత.

"రానని రాలేననీ ఊరకె అంటావు, రావా లని ఆశ లేనిదే......" అని బిగ్గరగా పాడు కుంటూ అక్కడ నుంచి బయలుదేరింది– పాపం ఏ మాత్రం సంగీత జ్ఞానం లేని సంగీత, సాగనంపడానికి గుమ్మం దాకా వచ్చిన గీత బిత్తరపోయి చూస్తుండగా !!



# మెదడుకు మేత ఈ పదానందం

పదాలకు అర్థాలు తెలియడంతో పాటు నానార్థాలు, పర్యాయ పదాలు, సామెతలు, జంట పదాలు, జాతీయాలు, సూక్తులు, లోకోక్తులు అన్నీ తెలిస్తేనే పదానందం లాంటి గళ్ళ నుడి కట్టు తయారు చేయ గలరు. అంతటి మేధాసంపత్తి ఉన్నవారు కనుకనే సుధామ పదివేల పజిల్స్ రూపొందించగలిగారు. ఇది సామాన్యమైన విషయం కాదు.

శ్రీ కె.వి.వి. సత్యనారాయణగారి చేయూతతో హాస్యానందం రూపొందించిన ఈ పదానందం పుస్తకం ఇటీవల విడుదలైంది.

ఈ 'పదానందం' తెలుగుభాషాప్రియులను అలరిస్తుందనేది అక్షర సత్యం. ఇందులో యాభై పజిల్స్ ఉన్నాయి. అందమైన లేఅవుట్ తో ముద్రించిన ఈ పుస్తకం ముఖచిత్రం సైతం ఆకట్టుకుంటుంది.

మల్లాది వెంకటకృష్ణమూర్తి గారు తమ ముందుమాటలో చెప్పినట్టు ఇది పూర్తిచేసే వారి కంటే తయారు చేసే వారికే ఎక్కువ మేధస్సు కావాలన్నారు. ఇది ముమ్మాటికీ నిజం!... ఆసక్తి కలిగించేలా పజిల్ ఇవ్వాలి. తేలికగా పూరించేలా ఇస్తూ ఓ ఐదారు పదాలు కొద్ది కష్టంగా ఇవ్వాలి. లేదంటే పాఠకుడు పత్రికను మూసివేసి పక్కన పడేస్తాడు. పజిల్ ఆలోచింపజేసేలా ఉండాలి. నిఘంటువు వెతికి రాసేలా ఉండాలి. ఎప్పటికప్పుడు సమకాలీన విషయాలను చొప్పించాలి. పజిల్ పూర్తి చేశాక పాఠకుడి మనసులో ఆనందం వెల్లి విరుస్తుంది.

శ్రీశ్రీ, పెద్దిభొట్ల, అదృష్ట దీపక్ వంటి ఉద్దండులు వారి స్థాయిలో వివిధ పత్రికల ద్వారా పదబంధాలను అందించారు.

నేడు సమర్థవంతంగా సుధామ, ఎలనాగ వంటి కొద్దిమంది మాత్రమే సమర్థవంతంగా నిర్వహించ గలుగుతున్నారు. గళ్ళ నుడి కట్టు కట్టేవారు సాహిత్యాభిలాషులై ఉండాలి. నిరంతరం పరిశీలన ఆసక్తి, ఓర్పు, నేర్పు పదాల విరుపులతోపాటు మైండ్ చురుగ్గా ఉండాలి. వర్తమాన రాజకీయాలు, సినిమాలు, సీరియల్స్, పురాణాలు, ఇతిహాసాలు... అన్నిటిపై అవగాహన ఉండాలి. జనరల్ నాలెడ్జి తెలిసి ఉండాలి. ఎక్కడ వేటిని ఎలా ఉపయోగించుకోవాలో తెలిసి ఉండాలి. మోతాదు తెలియాలి.


మరి ముఖ్యంగా అన్ని వయసుల వారిని పజిల్ ఆకట్టుకోవాలి. అప్పుడే పాఠక ఆదరణ పొందుతుంది.

ఈ పజిల్స్ పూరించడం అలవాటైన వారికి అనేక పదాలకు అర్థాలు తెలిసి భాషపై పట్టు ఏర్పడుతుంది. ముఖ్యంగా ఐదవ తరగతి నుండి ఇంటర్ స్థాయి వరకు ఉన్న పిల్లలకు ఈ పదానందం పోటీ నిర్వహించి బహుమతులు ఇవ్వవచ్చు.

ఈ పజిల్స్ కు ఎవరు ఎన్ని రకాల పేర్లు పెట్టుకున్నా తెలుగు భాషా పరిరక్షణే అంతిమ ధ్యేయం అవుతుంది.

ఇలా ఈ పుస్తకం అచ్చు వేసినందుకు హాస్యానందం రాము గారికి, కె.వి.వి సత్యనారాయణ గారికి అభినందించి తీరాలి.

ఉద్యోగ బాధ్యతలు మోస్తూనే కార్టూనిస్టుగా కథకునిగా, వ్యాస కర్తగా, రచయితగా అనేక సాహితీ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించిన సుధామ గారిని ప్రత్యేకంగా అభినందించి తీరాలి.




ఈ పదానందం ప్రతి పాఠశాలలోనూ ఉండాలి. ఉపాధ్యాయులు పిల్లలకు పూర్తిచేసే విధానాన్ని నల్ల బల్లపై వివరించి చెబితే పజిల్స్ పట్ల పిల్లలు ఆసక్తిని పెంచుకుంటారు. తద్వారా చదివే అలవాటు పెరుగుతుంది. అనేక రెఫరెన్స్ పుస్తకాలను వెతికి పూరించడం వల్ల పిల్లలు ఉత్తమ పాఠకులుగా తయారై విజ్ఞానవంతులవుతారు.

ఈ పుస్తకం చివరిలో సమాధానాలు కూడా ఇవ్వటం వలన కొన్ని మనకు తెలియని 'తెలుగుపదాలు' నేర్చుకోవటానికి వీలవుతుంది.


116పేజీల ఈ పుస్తకం వెల 125 రూపాయలు మాత్రమే!

ఫోన్‌పే / గూగుల్ పే ద్వారా 125 రూపాయలు పంపితే కొరియర్‌లో ఈ పుస్తకం పంపుతారు (కొరియర్ చార్జీలు ఫ్రీ).

మరిన్ని వివరాలకోసం ఈ కింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు– 9849630637, 9676444548

– డా॥రావెళ్ల

# ఇంతింతై... వటుడింతై...



కె.వి.సుమలత,
9492656255

**"నాకు బాగా తల నెప్పి వస్తుంది లేవండి... కాఫీ పెట్టుకు రండి... లేవండి!" బుజ్జి దుప్పటి లాగుతూ లేపింది.**

**"అబ్బా! కాసేపు పడుకోనివ్వవే!" అంటూ అప్పారావు మళ్ళీ దుప్పటి ముసుగులో మునిగిపోయాడు.**

**"లేస్తారా లేదా?!" ఉరుములా ఉరిమింది.**

**"ఒక్క నిమిషంలో తెస్తానే!" లేచి కిచెన్‌లోకి పరుగెత్తాడు.**

కాఫీ సిప్ చేస్తూ– "అర్జెంట్‌గా డాక్టర్‌గారి అప్పాయింట్‌మెంట్ తీసుకోండి!" బుజ్జి ఆర్డర్ జారీ చేసింది.

"హతవిధీ! మళ్ళీ హాస్పిటల్‌కి ఎందుకే?... తలనెప్పికి టాబ్లెట్ వేసుకుంటే తగ్గిపోతుంది!"అప్పారావు తల పట్టుకున్నాడు.

"చిన్న పామునైన పెద్ద కఱ్ఱతో కొట్టమన్నారు. తలనెప్పే కదా అని ఊరుకుంటే రేపు ఏదైనా పెద్ద ప్రమాదం జరగొచ్చు..." కప్పులో చివరి బొట్టు కూడా తాగి కప్పు పతిదేవుడి చేతికి ఇచ్చింది.

బుజ్జికి ప్రతి చిన్నవిషయాన్నీ భూతద్దంలో చూడటం అలవాటు. అప్పారావు మెతక తనాన్ని అలుసుగా తీసుకొని ఒంటిని సుఖపెట్టడం అలవాటు చేసుకుంది... పెళ్లికి రివటలా ఉండేది. ఏడాదికే బజ్జీలా మారిపోయింది బుజ్జి!

చీటికీ మాటికీ అనారోగ్యం పేరుతో హాస్పిటల్‌కి వెళ్ళడం నీరసం అంటూ బలానికి మందులు, పళ్లు, డ్రై ఫ్రూట్స్ తెప్పించుకొని తింటూ టీవీకి, మంచానికి న్యాయం చేస్తుంది.

పాపం అప్పారావు జీవితం, వంటగదికి, ఆఫీస్‌కి... జీతం హాస్పిటల్‌కి, పళ్ళకి, డ్రైఫ్రూట్స్‌కి అంకితమైపోయింది.

చచ్చినట్లు డాక్టర్‌గారి అప్పాయింట్మెంట్ తీసుకున్నాడు.

"పదకొండు గంటలకు నువ్వు వెళ్ళవే...నాకు రావడం కుదరదు. ఆఫీస్‌లో మా బాస్ ఊరుకోవడం లేదు. ఎప్పుడూ మీ ఆవిడకి బాగాలేదు అని లీవులు పెడుతున్నావు అని తిడుతున్నారు" అన్నాడు అప్పారావు.

"నో!... అలా కుదరదు మీరు రావాల్సిందే నన్ను తీసుకెళ్లాల్సిందే! ఇంత తలనెప్పితో ఒక్కదాన్ని ఎలా వెళ్తాను?..." ఈసారి మెరుపు మెరిసింది.

అప్పారావు అసలే బక్క పలుచని వ్యక్తి. బుజ్జికి సేవలు చేస్తూ మరింత అర్భకుడిలా తయారయ్యాడు.

తల దించుకుని అడ్డ దిడ్డంగా ఊపాడు తల!

✦ ✦ ✦

బుజ్జిని చూడగానే డాక్టర్ ముఖంలో కంగారు కనిపించింది.

ఎప్పుడూ ఏదో ఒక కొత్త రకం అనారోగ్యం చెప్పి విసిగిస్తుంది.

మళ్ళీ ఏం చెప్తుందో అనుకున్నాడా డాక్టర్.

"అదేంటి? మొన్నేగా వచ్చారు? మళ్ళీ ఏమైంది?" అన్నాడు డాక్టర్.

"అబ్బో! చాలా తలనెప్పిగా ఉందండి. తలలో ఒక సైకిల్ గిర్రు గిర్రున తిరిగినట్లు అనిపిస్తుంది డాక్టర్ గారూ!"

తృళ్ళిపడ్డారు ఆయన.

"ఏమన్నారు?!!" అనుమానంగా చూస్తూ అడిగాడా డాక్టర్.

పక్కనున్న అప్పారావు– "సైకిల్ తిరగడం ఏంటే?..." భోరు భోరుమన్నాడు.

"అవునండి! ఆగకుండా తిరిగేస్తుంది... ఎలా ఆపాలో తెలియడం లేదు!" బుజ్జి అంది.




డాక్టర్ పిచ్చి చూపులు చూసాడు!

అయోమయంగా చూసి కొన్ని టెస్ట్‌లు రాసాడు.

చేపించుకొని రండి అని పంపించేసారు.

అన్ని రిపోర్ట్స్ నార్మల్‌గానే వచ్చాయి.

బలానికి, తలనెప్పికి మందులు రాసి ఇచ్చాడు.

ఒక వారం గడిచింది.

అప్పారావు ఊపిరి పీల్చుకుందాము అనుకున్నాడో లేదో మళ్ళీ తలనెప్పి అని హడావిడి చేసింది బుజ్జి.

డాక్టర్‌గారు 'ఎలా ఉన్నారు' అని అడగక ముందే...

"డాక్టరు గారూ!... మీరిచ్చిన మందులు అసలు పని చేయలేదు. తలలో బైక్ తిరుగుతున్న

మోత వస్తుంది!" అంది బుజ్జి.

డాక్టర్‌గారి చేతిలో స్టెతస్కోప్ కింద పడే శారు అయోమయంతో.

"ఏమంటున్నారు?..." డాక్టర్ ముఖంలో రంగులు మారుతున్నాయి.

అప్పారావు తల పట్టుకున్నాడు లబ లబా మంటూ...

డాక్టర్‌గారు 'ఎమ్.ఆర్.ఐ తీసి చూద్దాం...' అని అప్పారావుకి చెప్పారు.

పాపం! కిమ్మనకుండా బజ్జీ లాంటి బుజ్జికి ఎమ్ ఆర్ ఐ చేయించాడు.

అందులో కూడా ఎటువంటి తేడా లేదు అని వచ్చింది.

మళ్ళీ టాబ్లెట్స్ రాసిచ్చారు డాక్టర్ గారు.

ఈసారి వారం కూడా గడవక ముందే మళ్ళీ హాస్పిటల్‌కి వచ్చారు బుజ్జి, అప్పారావు.

వీళ్ళను చూస్తే డాక్టర్‌కి ముచ్చెమటలు పోసాయి.

తమాయించుకుని..."ప్రాబ్లెమ్ తగ్గింది కదా! బుజ్జిగారూ?" డాక్టర్‌గారి మాట పూర్తి కాకుం డానే...


"పెద్ద ట్రాక్టర్ తలలో తిరుగుతుంది డాక్టర్ గారు! జుయ్ జుయ్ మంటూ ఒకటే సౌండ్ వస్తుంది."

డాక్టర్ నోరు తెరిచి చూస్తున్నారు.

ఈగలు వెళ్ళినా పట్టించుకోకుండా వింటు న్నారు.

"తిరిగి తిరిగి ట్రాక్టర్ ఆగాలి కదండీ ఆగ డమే లేదు డాక్టర్ గారూ!" బుజ్జి రొప్పుతోంది.

"అసలు ఈ ట్రాక్టర్ తిరగడం ఏంటండీ? మీకు నెప్పి ఎక్కడ? ట్రాక్టర్‌లో ఎక్కి ఎక్కడికైనా వెళ్ళారా?"



"ఎక్కడం కాదండీ...నెత్తిలో ఉన్నట్లుంది. నెప్పి అంటారా? ఈ తల అంతా ట్రాక్టర్ తిరిగి తిరిగి పుండై పోయింది."

"మొన్న బైక్ తిరిగింది అన్నారు. అంతకు ముందు సైకిల్ తిరిగింది అన్నారు. ఇప్పుడు ట్రాక్టర్ తిరుగుతుంది అంటున్నారు. ఎమ్ ఆర్ ఐ తీయించాను. అన్ని రకాల పరీక్షలు చేయిం చాను. టెస్టుల్లో ఏమీ ప్రాబ్లం లేదు... మళ్ళీ ఈ గోల ఏంటండీ?..."

డాక్టర్ తల పట్టుకున్నాడు.

"మళ్ళీ ఎమ్ ఆర్ ఐ తీయించమంటారా?"

అప్పారావు మళ్ళీ లబ లబా మన్నాడు.

"మీరు ఊరుకుంటారా?" మళ్ళీ ఉరుము ఉరిమింది బుజ్జి.

"మీకు ఏదైనా వెహికిల్ ఫోబియా ఉందా?" డాక్టర్ అడిగారు.

"లేదండీ! అసలు నాకు వెహికిల్స్ అంటే ఇష్టం కూడానూ!" రాగం తీసింది బుజ్జి.

"తిరిగి తిరిగి అదే ఆగిపోతుంది బుజ్జి గారూ! మీరు పట్టించుకోకండి."

అన్నాడు డాక్టర్.

"పెట్రోల్ ఉన్నంత సేపు తిరుగుతుంది కదండీ?" మళ్ళీ అప్పారావు నోరు తెరిచాడు.

"ఈ ట్రాక్టర్‌లో పెట్రోల్ అయి పోవా లంటే ఏం చేయాలి డాక్టర్‌గారూ?"

బుజ్జి మళ్ళీ రొప్పుతోంది.

వాళ్లిద్దరి పిచ్చికి డాక్టర్‌గారికి కూడా మతి పోయింది.

"డాక్టర్ గారూ! నాకో అనుమానం కలిగింది. ఈసారి మా ఆవిడ తల మీద కారు తిరుగుతుందో ఏమో? అప్పుడు అది పెట్రోల్ కారో, డీసిల్ కారో, గ్యాస్ కారో మనకు తెలుస్తుందా?... వాటికి కూడా టాబ్లెట్స్ ఉంటాయా?"


అప్పారావు అడిగాడు.

డాక్టర్‌కి ఏమీ సమాధానం ఇవ్వాలో తెలి యక జుట్టు పీక్కున్నాడు.

అది చూసి బుజ్జి ఒక్కసారిగా ఆకాశంలో ఒకేసారి ఉరుములు మెరుపులు కలగలిసి నట్లు పెద్దగా– "ఏవండీ!... ఢీ!!.. ఢీ!!! ఢీ... అంటూ బుజ్జి అరిచింది.

## ఏడు వారాల నవ్వులు

(ARUN)




అక్కడున్న టేబుల్...టేబుల్ మీద... వస్తువులు గడ గడ లాడాయి.

అంతలో...

"అమెజాన్ కొరియర్‌బాయ్ వచ్చాడు లోపలకు పంపామంటారా?..." అంటూ నర్సు లోపలకు వచ్చింది.

నర్సు మాటలు విని... సరే అన్నట్లుగా తలూపారు డాక్టర్.

కొరియర్ బాయ్ రైలు బొమ్మ ఉన్న బాక్స్ తీసుకొని లోపలకు వచ్చి డాక్టర్ గారికి డెలివరీ చేసాడు.

"అమ్మో! రైలు... రైలు అంటే నాకెంత ఇష్టమో! చుక్...చుక్...చుక్.. అంటూ" బొమ్మ ఉన్న బాక్స్ దగ్గరకు వెళ్ళింది బుజ్జి .

"బుజ్జీ! ఆ బొమ్మ మనది కాదు!" అని అప్పారావు బుజ్జి చేతిని పట్టుకొని వెనక్కులాగే ప్రయత్నం చేయబోయాడు.


పాపం! కొండను జరపడం ఎంత కష్టమో బుజ్జిని జరపడం అంతే కష్టం కదా!

బుజ్జి ఎంచక్కా బాక్స్ చించేసి బొమ్మ బయటకు తీసింది.

చిన్న పిల్లలాగా–

"నేను రైలులో ప్రయాణిస్తున్నాను మీరూ వస్తారా?" అని బొమ్మని నెత్తి మీద పెట్టుకొని అప్పారావుని అడిగింది.

అప్పారావు 'రాను' అని తల ఆడించాడు.




అప్పుడు డాక్టర్‌గారికి లైటు వెలిగినట్లు ఒక ఆలోచన తట్టింది.

"అప్పారావు గారు! మీ ఆవిడ బొమ్మలతో ఆడుకుంటారా? నిన్న ట్రాక్టర్ బొమ్మతో ఆడుకున్నారా?" అడిగాడు డాక్టర్.

"అవునండి! బుజ్జికి బొమ్మలంటే ప్రాణం. రకరకాల బొమ్మలు ఆన్లైన్ లో ఆర్డర్ ఇస్తుంది. ఈ మధ్య అన్నీ వాహనాల బొమ్మలు తెప్పించుకుంటుంది... నా సంపాదనలో సగం బొమ్మలకు, సగం హాస్పిటల్‌కి అయిపోతుందండీ..." దీనంగా అన్నాడు అప్పారావు.

"హమ్మయ్యా! ఇప్పుడు మీ ఆవిడ కొచ్చిన జబ్బు ఏమిటో అర్థం అయింది అప్పారావు గారు! ముందు మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ చేసేయండి. తరువాత మీరు వంట చేయడం మానేసెయ్యండి... టీవీ కనెక్షన్ తీయించేయండి. ఇక నా దగ్గరకు మీరు మళ్ళీ రావలసిన అవసరం రాదు!" అని డాక్టర్ అన్నారు.

"బుజ్జి గారు! ఆ బొమ్మ ఇచ్చేయండి లేకపోతే రేపు మీ తలలో రైలు పరుగెత్తుతుంది!" అని బుజ్జి తలపై బొమ్మ లాక్కున్నారు.

'ఆ!'...అంటూ నోరు తెరిచి చూసింది బుజ్జి.

అప్పారావు డాక్టర్ మాటలకు బజ్జీలా ఉబ్బిపోయాడు.


విలువైనది
DAYAKAR
FIRE ENGINE
DAYAKAR






డాక్టర్స్ స్టైల్ క్లబ్ వ్యవస్థాపకులు

**డాక్టర్ రామకుమార్,** షుగర్‌వ్యాధి నిపుణులు

**ఫన్** ప్రశ్నలకు-

ప్రముఖ హాస్య నటులు **సుదర్శనమ్**

**పంచ్** సమాధానాలు

*Cartoons: Gopalkrishna*

✦ నవ్వు నాలుగు విధాల గ్రేట్ అని అంటారు కదా దీన్ని మీరు ఎలా ఎక్స్‌ప్లెయిన్ చేస్తారు?

**నవ్వుకోవటం తెలిస్తే నలభై రకాలుగా నవ్వుకోవచ్చు... ఇలా ఎక్స్‌ప్లెయిన్ చేయటాలు గట్రా ఉండవు... ఎంజాయ్ చేయటం, ఎంటర్‌టైన్ చేయటం తప్ప!**





✦ నవ్వటం వలన అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఒక పరిశోధనలో తేలింది... ఎక్కువగా నవ్వుకోవాలంటే ఏం చేయాలి?

**ఏం చేయాలో ఆ 'పరిశోధన'లో చెప్పలేదా?... అదే తెలిస్తే పరిశోధనలు చేయకుండా హాయిగా నవ్వుకుంటూనే ఉండేవాడు కదా?!**



✦ మీరు మెడికల్ డాక్టర్ అనుకొని ఎప్పుడైనా పేషెంట్స్ వచ్చారా? వచ్చి ఉంటే మీరు ట్రీట్మెంట్ ఏం చేశారు?

**చేసాను...**

**'డబ్బుల' ట్రీట్‌మెంట్ కాదు...**

**'నవ్వుల' ట్రీట్‌మెంట్!**



✦ మన సీనియర్ కమెడియన్లు అందరూ స్వర్గంలో ఏం చేస్తూ ఉంటారు?

**అంత క్యూరియాసిటీ ఉన్నవాళ్ళు వెళ్ళి చూడటమే!!**



✦ జంధ్యాల గారు బ్రతికుంటే ఇప్పుడు కామెడీ సినిమాలు ఎలా ఉండేవి?


**అప్పట్లాగే ఉండేవి...!!**

✦ మనం చిన్నప్పుడు ఎక్కువ నవ్వుతాము పెద్దయ్యాక నవ్వు తగ్గిస్తాం అని ఒక పరిశోధనలో తేలింది... నవ్వులు పెరగాలంటే ఏం చేయాలి?


**జాబ్ 'ప్రాక్టీస్' పెరిగి... 'జాయ్' ప్రాక్టీస్ తరిగి... నవ్వుని తగ్గిస్తారు... తమ నవ్వుని, ఇతరుల నవ్వుని కూడా! ('మనం' అని నన్ను కలపకండి!)**



✦ ప్రతి ఆఫీసులో నవ్వడానికి కొంత సమయం కేటాయిస్తే ఏమైనా ఉపయోగం ఉంటుందా?
**ఆఫీసుల్లో 'బాస్'లు నవ్వరు... నవ్వే వాళ్ళని భరించరు! (మీ సంగతినాకు తెలీదు!)**



✦ నా దగ్గరకు వచ్చే పేషెంట్లను నవ్వించాలంటే ఏం చేయాలి?
**మీ 'థాట్' బాగానే ఉంది... అది వాళ్ళకి 'టార్చరేమో' కన్‌ఫర్మ్ చేసుకోండి... వాళ్ళు పరారైతే ప్రాక్టీస్ దెబ్బ తింటుంది!**






✦ ఒక పేషెంట్ వచ్చాడు... కంప్లైంట్ చెప్పమంటే... నేను చెప్పేకాడికి నువ్వేంటయ్యా డాక్టర్‌వి... నువ్వే కనుక్కోవాలి అన్నాడు! మీరైతే ఏం చేస్తారు?
**నేను ఏమీ చెప్పనుగాక చెప్పను... చేయ్యనుగాక చేయను... ఎందుకు చేయాలి?... నేను డాక్టర్‌నైతే కదా!?**



✦ మీ అభిమాన హాస్య నటులు, నటి ఎవరు?
**నన్ను నవ్వించిన వాళ్ళు!!**






✦ కమెడియన్స్‌కి బోరు కొడితే ఏం చేస్తారు?
**నవ్వే వాళ్ళ కోసం ఎదురు చూస్తారు... నవ్వించినా నవ్వని వాళ్ళతో బోరే కదా!!**


✦ మా ఫ్రెండ్ ఒకడికి మొబైల్ ఫోన్ బాగా ఎక్కువ అలవాటైపోయింది... అది ఆపమని నేను వాట్సాప్ చేస్తున్నాను, ఫోన్ చేస్తున్నాను, మెసేజ్ పెడుతున్నాను... అయినా వాడు ఫోను వాడకం తగ్గించట్లేదు! ఎలా తగ్గించాలి?
**ముందు మీరు తగ్గించాలి... ఫోన్‌లు చేయటం...వాట్సాప్ మెసేజ్‌లు చేయటం! అప్పుడు మీ ఫ్రెండ్ మిమ్మల్ని ఫాలో అవుతాడు!**



✦ భార్యను నవ్వించాలంటే ఏం చేయాలి?
**'సొంత' భార్యలు నవ్వరు... ఇది అనాదిగా భర్తల అనుభవ ఉవాచ!! (నాకు తెలిసి ఆవిడ బాగానే నవ్వుతారే... మీరే కొంచం 'కొత్త' జోకులు చెప్పాలేమో... ఓసారి ఆలోచించండి!)**



✦ మేము మిమ్మల్ని కలిస్తే జోక్స్, ఫన్ లేదా నవ్వు ఎక్స్‌పెక్ట్ చేస్తాం! మరి మా దగ్గర్నుంచి మీరు ఏం ఎక్స్‌పెక్ట్ చేస్తారు?
**మీరు వాళ్ళ 'ఆరోగ్యం' ఎక్స్‌పెక్ట్ చేసినట్టే... నేను మీ 'ఆనందం' ఎక్స్‌పెక్ట్ చేస్తా... దాంతో 'ఫీజ్' కూడా... మీలాగే!!**



# క్షణికానందం

బొందల నాగేశ్వరరావు,
9500020101

**అప్పారావు టిప్ టాపుగా డ్రస్ చేసుకొని... బోలెడు పెర్ఫ్యూమ్‌ని ఒంటికి దట్టించుకొని... నల్ల కళ్ళజోడును కళ్ళకు తగిలించుకొని... బైకులో వెళుతున్నాడు.**

**అందాక అప్పారావు కోసం రోడ్డు మీద మాటేసి ఎదురు చూస్తున్న రామారావు, బైకుకు అడ్డంగా వెళ్ళి నిలబడ్డాడు.**

**ఎలాగైనా సరే ఇవాళ అప్పుగా అప్పారావు వద్ద మూడు వేలు గుంజి పారేయాలను కొంటూ...**

**అప్పారావు దగ్గరికొచ్చి బైకునాపి కళ్ళజోడును చేతికి తీసు కొని– "ఏమిటోయ్! బైక్కు అడ్డు తగులుతున్నావ్?" కళ్ళెగరేస్తూ అడిగాడు.**

"ఏం లేదు గురూ! నాకు అర్జంటుగా ఓ మూడు వేలు అప్పు కావాలి!" అన్నాడు రామారావు.

'ఇవాళ తనకు టిఫన్ పెట్టించటానికి బకరాగాడొకడు దొరికాడని తనలో తానే అనుకొని కాస్త బెట్టుగానే–

"కుదరదోయ్! ఓ ముఖ్యమైన పనిమీద టౌనుకు వెళుతున్నాను... అదిగో ఆ హోటల్లో టిఫిన్ చేసి వెళ్ళాలి. ఇప్పటికే ఆలస్యమైంది. అప్పు సంగతి రేపు చూద్దాం. తప్పుకో!" అన్నాడు బైకును రైజ్ చేస్తూ అప్పారావు.

"కుదరదు గురూ! నాకు ఇప్పుడే కావాలి! పద...హోటల్‌కి నేనూ వస్తాను!" అంటూ బైకు వెనుక సీటులో కూర్చొన్నాడు.

అప్పుడు రామారావే బిల్లు కడతాడన్నది దృఢంగా ఋజువు చేసు కున్న అప్పారావు–

"అయితే పద! టిఫిన్ తిన్న తరువాత డబ్బులు అక్కడే ఇస్తాను. ఇంతకు టిఫిన్‌కు ఇద్దరికి కలసి ఓ వందవుతాయి... నీ వద్ద వంద వున్నాయా?" అడిగాడు హోటల్లోకి నడిచి ఓ కార్నర్ టేబుల్లో కూర్చొంటూ.

"వంద లేకుండా నేను ఇంటినుంచి బయటికి రాను గురూ! వున్నాయిలే..." అంటూ వాష్ బేషిన్ వద్దకు వెళ్ళాడు.

చెయ్యి కడుక్కొని వచ్చి కూర్చున్నాడు రామారావు.

అంతలో టేబుల్ మీదున్న ఫోన్ రింగయ్యింది.


"హల్లో..." అన్నాడు అప్పారావు స్పీకరు బట్టన్ నొక్కి రామారావు కూడా వినాలని.

అవతలి నుంచి... "ఏమండీ! నేనే మాట్లాడుతున్నాను... మీరు లక్ష రూపాయల్లోపు డాలర్ చెయిన్ కొనుక్కోమన్నారు... ఇక్కడ లక్షా పదివేల రూపాయల్లో చాలా అందమైన చెయినొకటి వుందండి... దీన్ని నా మెళ్ళో వేసుకుంటే చూసే ఆడాళ్ళకు ఈర్ష్య పుట్టుకొస్తుందండి. అంటే అంత బాగుంది మరి. కొనేసుకోమంటారా?" అడిగింది ఫోన్‌లో ఆడగొంతు.

"అదనంగా ఓ పదివేలేగా!... కొనేసుకో!" అని ఫోన్ కట్ చేసి నవ్వుతూ ఇడ్లి విరిచి నోట్లో పెట్టుకొన్నాడు అప్పారావు.

టిఫిన్ తింటూ సంభాషణ విన్న రామారావు–

'దరిద్రుడు! భార్య చెయిన్ కావాలంటే లక్షా పదివేలయినా పర్వాలేదు కొనుక్కోమని చెప్పాడు... అదే నేను మూడు వేలు అప్పివ మ్మంటే ముష్టి మెలికలు పెడుతున్నాడు. సరేలే...డబ్బు తీసుకొని నా ఇంటి చుట్టూ తిప్పుకుంటాను వీడ్ని!' అని మనసులో అనుకొంటూ సర్వర్ తెచ్చిన కప్పు కాఫీని రెండు భాగాలుగా చేసి కప్పును రామారావు వేపుకు నెట్టి తను సాసర్లోని కాఫీని జుర్రు కున్నట్టు తాగుతున్నాడు.




అప్పుడు మళ్ళీ ఫోన్ రింగయ్యింది.

"హల్లో..." అన్నాడు అప్పారావు.

"నేనేనండీ! చెయిన్ కొనుక్కున్నాను... ఇప్పుడు బట్టలషాపులో వున్నాను... చీరను కొనుక్కోవటానికి మీరు అయిదు వేలే ఇచ్చారు. ఇక్కడ కొత్తగా పెద్ద రెడ్డు బోర్డరు విత్ బ్లౌజ్ పీస్‌తో అందంగా ఓ చీర వుందండి. దాన్ని కొనుక్కుంటానండి.... ప్లీజ్!" బ్రతిమాలింది.

"ఓకే! అదేం భాగ్యం! అదనంగా వెయ్యేగా! తీసేసుకో!" అని ఫోన్ ఆఫ్ చేసి కాఫీ తాగాడు.

తన పర్సులోనుంచి డబ్బు తీసి లెక్కపెట్టి రామారావు చేతిలో పెట్టాడు అప్పారావు.



రామారావు డబ్బును లెక్కపెట్టుకొని–

“గురూ! ఇందులో వంద తగ్గాయి!” అన్నాడు.


“తగ్గలేదు... నేనే తగ్గించి ఇచ్చాను!”

“అదేంటి గురూ... టిఫిన్ కూడా నేనే పెట్టించానుగా!” ఆశ్చర్యపోతూ అన్నాడు.

“అందుకే వంద తగ్గించా! లేకుంటే మూడు వేలకు నూటాయాభై పట్టుకునేవాణ్ణి” అని నవ్వుతూ బయటకి నడుస్తుంటే...

ఒకతను పరిగెత్తినట్టు అప్పారావు వద్దకొచ్చాడు.

“సార్!... ఆ చివరి టేబుల్లో కూర్చొంది తమరేగా? ఆ టేబుల్ మీద నా సెల్ ఫోను పెట్టి మరిచిపోయి వెళ్ళి పోయానండి... మీరేమైన చూశారా?” ఆయాస పడుతూ అడిగాడు.




“ఇదేనా... అయితే తీసుకో! అజాగ్రత్తగా వుండమాకయ్యా బాబూ!” ముసి ముసి నవ్వుతో బైకు వద్దకు నడిచాడు అప్పారావు.

“గురూ! అయితే ఇందాక మాట్లాడిందీ....” నసుగుతూ అన్నాడు రామారావు.


“ఆది పెళ్ళాంతోనే! ఆ ఫోన్ వాడిదే. టేబుల్ మీద వదిలిపెట్టి వెళ్ళి పోయాడు. ఇక ఆడి పెళ్ళాం నేనే తన భర్తనుకొంటూ... నాతో మాట్లాడి, నా నోట పలికిన ఆ రెండు మాటలతో తనకు నచ్చిన నగ, చీర కొనుక్కొని వెళ్ళిపోయింది... ఇందులో నాకు లాభమేంటనేగా నీ సందేహం?... నాకు లాభమేమిటంటే నేను కాస్సేపు ఆవిడకు భర్తనై పోయి ఆనందించాను... తెలుసా?” అంటూ నవ్వాడు అప్పారావు.


“ఓహో! ఒకటి రెండు నిముషాలు పాటు ఆనందమనే సాగరంలో తేలియాడారన్న మాట! అయితే ఇలాంటిదాన్నే క్షణికానందమంటారు... మీరు అసాధ్యులండీ బాబూ!... మీతో జాగ్రత్తగానే వుండాలి మరి!” అన్నాడు రామారావు.

“మరంతేగా... చెప్పడం మరిచాను!... వచ్చేనెల వడ్డీతో సహా ఆ మూడు వేలిచ్చేయ్! నీ ఇంటి చుట్టు నన్ను తిప్పుకోమాకు. తేడా వచ్చిందో బ్యాంకు వాళ్ళు పంపినట్టు నీ వద్దకు నేను రౌడీలను పంపాల్సివుంటుంది!” నవ్వుతూ అన్నాడు అప్పారావు.


‘అలాగే’నన్నట్టు తలూపుతూ కిమ్మనకుండా బైకెక్కి కూర్చొన్నాడు రామారావు.



నవ్వు జువ్వలు
బాబ్జీ


ఎలచ్చన్లో మీరిచ్చిన హామీల్లాగే నిన్న మీరు పంచిన టపాసులన్నీ తుస్సేనంటున్నాయ్ సారూ!...


పండక్కి ఉంగరం పెట్టలేదని పగబట్టావే గదల్లుడూ....


అప్పుకోసం నే వస్తున్నట్లు వీడికెలా తెల్సిందబ్బా?!!


నువ్వెంతూదినా, ఆఖరికి మంటల్లో ఏసి కాల్చినా అవి పేలవుగాక పేలవు అల్లుడూ!.. నువ్విలాంటి పనేదో చేస్తావనే డమ్మీబాంబులు చేయించా..నీకోసం!..అదీసంగతి!!!
BOMBS


మా అమ్మా నాన్నల కున్న మతిమరుపు జబ్బుల్ని అడ్డం పెట్టుకుని ఒక్కో పండక్కి ఇన్నిసార్లు మీరు బట్టలు, కానుకలు పెట్టించుకోవడం చాలా అన్యాయమండీ!





## దటీజ్ వెంగళ్రావు!

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

తర్కారావ్ కాస్త గొంతు సవరించుకుని- "ఓ సారి, చిన్న పని మీద విశాఖపట్నం వచ్చిన పిల్లబాబు, పనిలో పనిగా తన స్నేహితుడు వెంగళరావ్‌ని కలవడానికి గాను అతని ఇంటికి వెళ్ళాడు.

తలుపు కొట్టగానే ఓ చిన్న సైజు పర్వతం లాంటి వ్యక్తి వచ్చి తలుపు తీసాడు. అతన్ని చూస్తూనే కళ్ళు తిరిగి, కాళ్ళు వణికాయ్.

వెంటనే గుమ్మం పట్టుకుని, కాస్త కళ్ళు నులుముకుని... మళ్ళీ చూసాడు.




'నేను ఇల్లు మారానా? లేక వీడు ఒళ్ళు చేసాడా! చూస్తుంటే ఇది వెంగళరావ్ కొంపలానే ఉందే! అయినా మంగళవారం పూటా ఆ తింగరి వెంగళరావ్ ఇంటికి వద్దండీ అని మా ఆవిడ ఇందాక ఫోన్లో చెప్పిన మాట వింటే ఈ అయోమయం ఉండేది కాదు!'...అనుకుంటూ మరోసారి కళ్ళు పెద్దవి చేసి అతని వంక చూసాడు.

ఆ పర్వతం లాంటి వ్యక్తి చిన్నగా నవ్వుతూ- "ఏంట్రా! తేననుకుని నూనె నాకిన వాడిలా అయోమయంగా చూస్తున్నావ్. నేనేరా వెంగళ రావ్‌ని. కాస్త ఒళ్ళు చేసానంతే... పుచ్చిన పచ్చి వెలక్కాయ్ తిన్నట్టు మొహం పెట్టి, నన్నలా గుచ్చి, గుచ్చి పిచ్చి చూపులు చూడ్డం ఆపి లోపలికి వచ్చి తగలడు!" అన్నాడు తలుపుని పూర్తిగా తీస్తూ.

అయినా పిల్లబాబు కాస్త అయోమయంగా చూస్తూనే లోనికి అడుగుపెట్టాడు.

అతన్ని కింద నుండి పైకి చిత్రంగా చూస్తూ- "అదీ... మరీ... ఓ మూడు నెలల క్రితం నేను విశాఖ వచ్చినపుడు నిన్ను కలిసాను. అప్పుడు నువ్వు బక్క పీనుగులా ఉండేవాడివి. కానీ ఈ మూడు నెలల్లో ఇలా మేలి పర్వతంలా మారిపోయావేంట్రా? చాలా ఆశ్చర్యంగా ఉందిరా నాయనా!" అడిగాడు పిల్లబాబు, తల గోక్కుంటూ.

"ఓహ్! అందుకా ఇందాకట్నుండీ రూపాయి బిళ్ళ గొంతులో ఇరుక్కున్నట్టు మొహం అలా పెట్టావ్. అదో పెద్ద కథ... మూడు నెలల క్రితం మేడ మెట్లు దిగుతూ జారి పడి కాలు విరగ్గొట్టుకున్నాను. దాంతో చిన్న సర్జరీ అయింది. అప్పుడు మా ఫేమిలీ డాక్టర్ గారు, సిగరెట్లు మానేస్తే మంచిదన్నారు. ఒకవేళ కాలిస్తే భోజనం తర్వాత మాత్రమే, అదీ ఒక్కటంటే ఒక్కటి మత్రమే తాగాలని మరీ మరీ చెప్పారు. ఇదిగో అలా ఆ డాక్టర్ గారి సలహా పాటించినప్పటి నుండీ ఇలా లావైపోతున్నాను..." చెప్పాడు దిగాలుగా.

వెంగళరావ్ మాటలకి ఇంకా అయోమయంగా మొహం పెట్టి-

"తొడ పాశం పెడితే బుగ్గ కందిపోయినట్టు, ఆ డాక్టరుగారు భోజనం చేసిన తర్వాత ఒక్క సిగరెట్ కాల్చుమన్నారు సరే, కానీ దాని కారణంగా ఇంత లావైపోవడమేంటో నాకర్థం కావడం లేదురా నాయనా!" మళ్ళీ బర బరా బుర్ర గోక్కున్నాడు.


అసలు విషయం వివరంగా చెప్పడంతో కళ్ళు తేలేసాడు పిల్లబాబు.

"ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! భోజనం తర్వాత ఒక్క సిగరెట్ మాత్రమే తాగాలన్నాడు ఆ డాక్టర్! సరే అని అదే పాటిస్తున్నాడు పిల్లబాబు. కానీ ఇందులో లావు అయిపోవడానికేముంది?... సరైన సమాధానం కాస్త అటు ఇటుగా చెప్పినా నీ జీతం పెంచేస్తాను" చెప్పాడు తర్కారావ్.

"కాసేపు ముక్కు గోక్కుని, సార్ తట్టింది!... చాలా సింపుల్ సార్. ఇది వరకు ఎప్పుడు పడితే అప్పుడు సిగరెట్లు తాగేవాడు. కానీ డాక్టర్ గారి మాట ప్రకారం, భోజనం తర్వాత సిగరెట్ కాల్చడంతో పాటు అప్పుడే టాబ్లెట్లు కూడా వేసుకోవడం వలన, అవి రియాక్షన్ ఇచ్చి ఇలా ఊబకాయం వచ్చి అలా ఉల్లిపాయ్‌బస్తాలా ఉబ్బిపోయి ఉంటాడు సార్!" చెప్పాడు సుబ్బారావ్ చాలా నమ్మకంగా.

"కాదు తమరి బొంద! ఆ డాక్టర్ గారు భోజనం తర్వాత మాత్రమే, అదీ ఒక్క సిగరెట్ మాత్రమే తాగమన్నారని, అతనికి సిగరెట్ కాల్చాలని పించినప్పుడల్లా భోజనం చేసేసి ఆ తర్వాత ఓ సిగరెట్ కాల్చేసేవాడు. అలా సిగరెట్ తాగడం కోసం రోజుకి పది పన్నెండు సార్లు తినడంతో ఊబకాయం వచ్చింది. అదీ అసలు సంగతి... నువ్వు దగ్గరగా కూడా చెప్పలేక పోయావు కనుక ఈ సారి కూడా నీ జీతం పెంచడం జరగదు!" అని తర్కారావు చెప్పగానే...

"మీ తర్కం మీదే కానీ నా తరపు అర్థం చేసుకోరు కదా!" అనుకుంటూ అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు సుబ్బారావ్!



# ప్రాప్తం

కంచనపల్లి ద్వారకనాథ్,
9985295605

**సూర్యోదయం అవ్వగానే కడుపులోకి కాఫీ, చేతిలోకి పేపర్ రానిదే ఏమి తోచదు జమదగ్నికి. పెళ్ళై రెండు సంవత్సరాలు అయినా పిల్లలు లేని జమదగ్ని రోజులాగే ఆ రోజు తెల్లవారి ఈజిచేయిర్‌లో కూర్చుని పేపర్ చదువుకుంటూ... అక్కడే వున్న టేబుల్ సొరుగు తెరచి తాతగారు వదిలేసి వెళ్ళిన భూతద్దం తీసి పేపర్లోని అక్షరాలని పెద్దవి చేసి చూస్తూ చిరునవ్వు నవ్వుకుంటుండగా భార్య బృందావతి వేడి వేడి పొగలు చిమ్మే ఫిల్టర్ కాఫీ అందించింది.**

"ఏమండి!... మీ కళ్ళద్దాలు కనపడలేదా ఏమిటి? ఆ భూతద్దపు చదువు?" అంది.

"ఆc...ఆc...వురికెనే..." అంటూ భూతద్దం లోపల పెట్టేసాడు.

" ఈ రోజు గుర్తుందా?... మా అన్న, వదినా, పిల్లవాడు, ఆడపడుచు, అందరు వస్తున్నారు అని మొన్ననే ఫోను చేసారు కదా గుర్తుందా? వాళ్ళు వస్తే టిఫినులు, కూరలు, పిండివంటలు చేసి పెట్టాలి కదా! అందుకోసం లిస్టు వ్రాసిపెట్టాను... మీరు కాఫీ తాగి ఫ్రెష్ అయ్యి... బజారుకెళ్ళి సరుకులు తీసుకుని రండి!"

"ఊc... అలాగే!... ఇంతకీ ఈ రోజు టిఫిన్ ఏం చేస్తున్నావ్?..." అడిగాడు జమదగ్ని ఆత్రంగా.

"మీకు ఇష్టమైన ఉప్మా, పెసరట్టు!" అంది.

కాఫీకప్పు పక్కనపెట్టి 'వావ్' ప్రోగ్రాములో సాయికుమార్‌లా...

"వావ్! మంచి కిక్ ఇచ్చే టిఫిన్!" అంటూ కుడిచేతి పిడికిలి బిగించి ఎడం చేతి అరచేతిలో గుద్దాడు...నిప్పు మాత్రం రాలేదండోయ్!

"ఏంటండి! అంత హుషారుగా వున్నారు" అంది భార్య.

"ఆc... ఏమిలేదు! మీ అన్నయ్య వాళ్ళు వస్తున్నారు కదా...ఆ మాత్రం హుషారు లేకుంటే ఎట్లా?" అని... మనసులో 'అదృష్టం పండబోతోంది' అనుకుంటూ... కాఫీతాగడం ముగించి టవల్ భుజాన వేసుకుని బాతరూం వైపు నడిచాడు జమదగ్ని.

✦✦✦

జమదగ్ని బజారు నుండి లిస్టులోని అన్ని సరకులు తెచ్చి ఇచ్చాడు.

సరుకులు రెండువేల రూపాయలు పైనే అయ్యాయి.

ఇంతలో బృంద వాళ్ళ వదిన ప్రవల్లిక, అన్నయ్య సూరి, పిల్లలు సాకేత్, హారిక, ఆడపడుచు సునంద అందరు ఇంటికి వచ్చేశారు.

వాళ్ళు ఫ్రెష్ అయ్యి వచ్చాక... రెండు రకాల టిఫినులు, కాఫీలు అందిస్తూ క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకుంది బృంద.

సునంద జోకులు చెప్పి అందరిని నవ్విస్తోంది...

"వదినా!... చెప్పడం మరిచాను... ఈ రోజు సాకేత్ పుట్టినరోజు" అంది ప్రవల్లిక.


జమదగ్ని వెంటనే పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ...

"ఈ రోజు సాయంత్రం కేక్ కటింగ్‌తో పాటు, కూల్డ్రింక్స్, స్నాక్స్ అన్ని తెచ్చి హంగామా చేద్దాం!" అన్నాడు హుషారుగా.

" అవునవును పుట్టినరోజు ఖర్చు అంత మాదే!... ఇంకేమి మాట్లాడ కండి!" అంది బృంద.

జమదగ్ని కేకు, కావలిసినవి అన్ని ఆన్‌లైన్లో ఆర్డర్ ఇచ్చాడు... పదిహేను వందలు దాకా అయ్యింది బిల్లు.

'అదృష్టం నాకు దక్కక పోతుందా?' అని మనసులో అనుకున్నాడు.




ఆ రోజంతా సరదాగా అన్ని విషయాలు మాట్లాడుకుంటూ...సాయంత్రం సాకేత్ పుట్టిన రోజు ఆట... పాటలతో...సంతోషంగా జరుపుకున్నారు.

పొద్దున్నే బృంద అందరిని నిద్ర లేపి–

"దుర్గగుడికి వెళ్దాం. అందరు ఫ్రెష్ అయితే టిఫిన్లు తినేసి బయలుదేరుతాం!" అంది.

అన్ని పనులు అయ్యాక బయలుదేరే సమయానికి సన్నగా వర్షం ప్రారంభమైంది.

"ఏమిటో ఈ వర్షం ఇప్పుడే రావాలా?... వర్షం రాకడ, కరెంటు పోకడ ఎవరికీ తెలీదు!" అంది బృంద.

రాను రానూ ఉరుములు మెరుపులతో వర్షం... రౌద్ర, భయానక, భీభత్స రూపం

దాలుస్తు ఏకధాటిగా మూడున్నర గంటలు కురిసి తగ్గుముఖం పట్టింది.

ఏమి తోచక టీవీ ఆన్ చేసాడు జమదగ్ని.

వార్తల్లో... బ్రేకింగ్ న్యూస్‌లో 'దుర్గగుడి ఘాట్‌రోడ్డులో... కొండ చరియలు విరిగి పడడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది... అవి తొలగించడానికి సాయంత్రం పట్టవచ్చు' అని వార్త రావడంతో అందరు నిరుత్సాహంలో పడిపోయారు. జమదగ్ని ఆలోచించి– "దుర్గగుడికి రేపు పోదాం... వానగుడా తగ్గుముఖం పట్టింది కాబట్టి మనం ఈ సాయంత్రం వరకు గాంధీకొండ, మంగళగిరి పానకాల నృసింహ స్వామి ఆలయం, మ్యూజియం, భవానిద్వీపం, ప్రకాశంబ్యారేజి... ఇవన్నీ చూద్దాం పదండి... అక్కడే మంచి హోటల్లో భోజనం చేద్దాం... సరిపోతుంది!" అన్నాడు.

అందరు సరే అని బయలు దేరారు.

ఖర్చు అంతా జమదగ్ని భరించాడు.

ఫోటోలు తీసుకున్నారు.

మరునాడు ఫ్రష్ అయ్యి దుర్గగుడికి వెళ్ళి... అమ్మవారి దర్శనం చేసుకుని... సంతోషంతో ఇంటికి చేరుకున్నారు.

బృంద అందరికి కొత్త బట్టలు పెట్టి ... తాంబూలం ఇచ్చింది.


రాత్రికి సూరి వాళ్ళు ఊరికి బయలు దేరాలి. ప్రవళ్ళిక సూట్‌కేసు సర్దుతుండడం జమదగ్ని గమనించాడు.

సూట్‌కేసులో నుండి ఒక లెదర్ బ్యాగ్ తీసింది.

జమదగ్ని కళ్ళు సంతోషం తో మెరిశాయి.

ఆ బ్యాగ్‌లో నుండి జమదగ్ని ఉహించినట్లు కాకుండా మరో పెట్టె తీసి మాత్రలు సూరికి ఇచ్చి– "వేసుకోండి! మళ్ళీ మరచి పోతారు!" అంది.






జమదగ్నికి క్షణం క్రితంవరకున్న సంతోషం కాస్త నీరు కారి పోయింది...అయినా ఆశ చావ లేదు. ఆఖరిక్షణం వరకు వేచి చూడాల్సిందే అనుకుంటూ ఎదురు చూడసాగాడు.

బస్సుకు టైం అవ్వడంతో బయలు దేరి బస్టాండుకు వెళ్ళి... వాళ్ళని బస్ ఎక్కించి... వీడ్కోలు నిరాశగా చెప్పి, బృంద, జమదగ్ని వెనుతిరిగారు.

జమదగ్ని ఆశించిన ఫలితం దక్కనందుకు రాత్రి సరిగా నిద్ర పట్టలేదు.

జమదగ్నికి రోజు వారి ఖర్చులు రాయడం అలవాటు. పొద్దున్నే ఐదుగంటల కల్లా లేచి యధావిధిగా డైరి తీసి...సూరివాళ్ళు వచ్చి నప్పటి నుండి లెక్కలు వేసి... జమ చేయగా– షుమారు పదివేలు దాక ఖర్చు అయ్యినట్లు తేలింది.

హతవిధీ! నాఖర్మ అనుకుంటూ నెత్తినోరు బాదుకోవాలనిపించింది.

సూరి వాళ్ళు వచ్చినప్పటి నుండి పేపర్ చూసే తీరిక లేకపోవడంతో... పాత పేపర్ తీసి చూశాడు.

అందులో దినఫలాలలో నిన్నటి మేష రాశి వారి ఫలితాల్లో బంధువుల వల్ల ధన నష్టం అని ప్రింట్ పడడానికి బదులు బంధువుల వల్ల ధనలాభం... అని ప్రింట్ అయినందుకు క్షమించండి!... అన్న ప్రింట్ చూసి... గొంతు పైకెత్తి గొంతు కోసిన మేకలా అరవబోయాడు.

ఇంతలో..."ఏమిటండి!... పొద్దున్నే మా వాళ్లకు పెట్టిన ఖర్చులు వ్రాస్తున్నారా?" అంది.

"ఆఁ... సుమారు పదివేలు దాకా ఖర్చు అయింది. పేపర్లో దినఫలాల్లో బంధువుల వల్ల ధన లాభం అని వేస్తే సంతోషంతో... అన్ని ఖర్చులు భరించా!... వాళ్ళు వెళ్ళే లోపు దిన ఫలం ఫలిస్తుందని ఎదురుచూసా... కాని అంతా తారుమారైంది నా పరిస్థితి." అన్నాడు ఆముదం తాగినట్లు ముఖం పెట్టి.

"ఊఁ! అలా ఎందుకు అనుకుంటారండి? మనకు పిల్లలు లేరు... వచ్చింది మా వదిన, అన్నయ్య, పిల్లలు. ఇద్దరం సంపాదిస్తున్నాం... అయినా మనం ఇన్నాళ్ళలో ఈ మూడు రోజులు వాళ్ళతో ఎంతో సంతోషంగా గడి పాము... ఇంతకంటే ఏమి కావాలి? అందరు కలిసి వుండే ఇలాంటి సంతోషాలు అరుదుగా జీవితంలో వస్తాయి... ఏమంటారు?" అంది.

కొన్ని క్షణాలు ఆలోచించిన జమదగ్ని–

"నిజమే!... మనమిద్దరమూ ఎప్పుడు ఆఫీసులు, ఇల్లు తప్ప... ఇలా బంధువులతో సంతోషం పంచుకోలేదు." అన్నాడు.

బృంద కాఫీ కప్పు తీసుకుని వెళ్ళిపోయింది.

పాత పేపర్ పక్కన పడేసి కొత్త పేపర్ తీసుకుని... హెడ్‌లైన్లు చదువుతూ ఒక చోట ఆగిపోయాడు.

జమదగ్ని కళ్ళు మెరిసిపోయాయి.


ఆ వార్తలో వాళ్ళ డిపార్టుమెంటుకు ఎప్పుడో రావలసిన అరియర్స్ కోసం అందరు కోర్టుకు వెళ్ళగా... ఆ కేసులో అనుకూలమై తీర్పు వచ్చింది. జమదగ్నికి సుమారు అరవై వేలు దాకా వస్తుంది.


రావనుకున్న డబ్బులు వస్తున్నాయి అని సంతోషంతో ఉబ్బి తబ్బిబైపోయి–


"ఇది అసలైన ధనలాభం... ప్రాప్తం!...' అనుకున్నాడు.






నవ్వు
జువ్వలు


ఇప్పటిదాకా టపాకాయలు ఎలా కాల్చాలో చూసారు..ఇప్పుడు గాయాలకి ఆయింట్‌మెంట్ ఎలా రాయాలో చూద్దాం!!!..



మా డాడీ..పేరుకే మిలట్రీ ఆఫీసర్.. మిలట్రీ టాంకులు వెంటేసుకుని పోట్లాడగలరు గానీ..ఒక్క సిసింద్రీ కూడా కాల్చలేరు..
యమ్ భయంకర్
మిలిటరీ మేజర్


అదేం లేదు..పెరిగిపోయిన ధరలకి ఈ టపాకాయలు కొనలేక...
పర్యావరణ కాలుష్యానికి కారణమవుతున్న ఈ దీపావళిని బహిష్కరించండి.


ఒర్రేయ్!..ఈ టపాకాయలు మీ బావగారికి దొరకనియ్యకండి..నీళ్ళుపోసి పాడుచేసేస్తారు.. ఆయనకి వీటిని కాల్చాలంటే భయం..



99% తగ్గింపు..
ఆ తగ్గింపు నిజమే!..కానీ ఒక్క కాకరపువ్వొత్తుల పాకెట్టే లక్ష రూపాయల రేటు పెట్టారు..

# పిల్ల దెయ్యానికి తిక్క కుదిరింది



బోలెం సత్యనారాయణ,
91 83175 93199

**భళ్ళున తెల్లవారింది... పక్షులు కిలకిలారావాలు చేస్తూ ఆహారాన్వేషణ కోసం దూరంగా వున్న పంట పొలాల్లోకి ఎగిరి పోతున్నాయి...ఎప్పటిలాగానే సమాధుల్లోంచి నిద్రలేచిన తల్లి దెయ్యం, పిల్ల దెయ్యం ఆ ఊరి మధ్యలో వున్న చింత చెట్టుపైకి చేరి కబుర్లు చెప్పుకోసాగాయి.**



ఇంతలో వున్నట్టుండి పిల్ల దెయ్యానికి ఓ చిలిపి ఆలోచన వచ్చింది.

వెంటనే అది తల్లితో– "అమ్మా! అమ్మా... ఈ రోజు నాకు మనుషుల్ని పట్టాలన్న కోరిక కలిగిందే... ఎలా పట్టాలో చెప్పవూ...?" అంది గారాలు ఒలకబోస్తూ.

ఊహించని ఆ హఠాత్పరిణామానికి అదిరిపడింది తల్లి దెయ్యం.

వెంటనే తేరుకుని– "ఏమిటే నీవు చెప్పేది?... నువ్వు మనుషుల్ని పడతావా? వద్దు తల్లీ... వద్దు! అలాంటి ఆలోచనను కల్లోకి కూడా రానీయకు. మనుషుల్ని పడితే మనకు ఎంత ప్రమాదకరమో... ఎన్ని దెబ్బలు తింటామో... ఎంత నరకం అనుభవిస్తామోతెలీదు నీకు!.. నా మాట విని నీ ప్రయత్నాన్ని విరమించుకో..." అంది కూతురు దెయ్యానికి ఎంతో నచ్చజెపుతూ.

కాని తల్లి మాటకు కొంచెం కూడా లెక్క చేయలేదు పిల్ల దెయ్యం. పైగా అది పెద్ద పెట్టున శోకాలు పెడుతూ – "ఊహూ... ఎలాగైనా ఈ రోజు నేను మనుషుల్ని పట్టవలసిందే. ఎవర్ని పట్టాలో చూపించు!" అంటూ దెయ్యం పట్టిన కోతిలా గంతులు వేయసాగింది.

ఇక ఎంత చెప్పినా లాభం లేదని– "సరే... నీ ఖర్మ! దాని పర్యవసానమేమిటో నీకు తెలిస్తేగానా తెలియదు!" అంటూ అటుగా ఎవరైనా వస్తున్నారేమోనని చూడసాగింది తల్లి దెయ్యం.

ఇంతలో రంగమ్మ, రాజయ్య అనే దంపతులు అటుగా రాసాగారు.

వాళ్ళు ఆ చెట్టు దగ్గరకు రాగానే తల్లి దెయ్యం పిల్లదెయ్యం వైపు తిరిగి–

"ఊఁ! ఇంకా చూస్తావేం...? వెళ్ళి ఆ రంగమ్మలో ప్రవేశించు!" అంది హుకుం జారీ చేస్తూ.

తల్లి అలా అనగానే... పిల్లదెయ్యం ఎంతో సంతోషంతో... వేగంగా గాల్లో ఎగురుకుంటూ వెళ్ళి... గబుక్కున రంగమ్మలో దూరింది.

అంతే! అప్పటి వరకూ భర్త వెంట మౌనంగా వచ్చిన రంగమ్మ వెంటనే జుట్టు విరబోసుకుని పిచ్చి పట్టినట్టు గట్టిగా అరవసాగింది.

అది చూసిన రాజయ్య అయోమయంలో పడ్డాడు. అప్పటి వరకు తనతో నవ్వుతూ, ఎన్నో కబుర్లు చెబుతూ వచ్చిన తన భార్య ఆ చెట్టు వద్దకు రాగానే ఎందుకలా ప్రవర్తిస్తుందో కొంచెం కూడా అర్థం కాలేదు.


వెంటనే భార్య వైపు తిరిగి– "ఒసే రంగీ! ఏమిటే... ఏమయ్యిందే నీకూ? ఇప్పటి వరకూ బాగానే వున్నావు కదే! ఇంతలోనే ఏమయ్యిందే నీకు?" అన్నాడు బిక్క మొహం పెట్టి.

"ఏమయ్యిందా!.. నీ శ్రాద్ధమయ్యింది.. నీ పిండాకూడయ్యింది!" అంటూ రాజయ్య చెంప చెళ్ళు మనిపించింది.

గట్టిగా తగిలిన ఆ దెబ్బకి రాజయ్య కళ్ళు కాసేపు బైర్లు కమ్మాయి. ఏం చేయాలో అర్థం కాకుండా వుంది.

ఇంతలో అటుగా వస్తున్న గణాచారి గంగయ్య... వాళ్ళని చూసి, వెంటనే వారి వద్దకు




వచ్చి– "ఏమిటి రాజయ్యా! ఏం జరిగింది? ఎప్పుడూ ఎంతో అన్యోన్యంగా వుండే మీ దంపతులు ఈరోజు ఇలా గొడవ పడుతున్నారేమిటి...?" అని అడిగాడు అనుమానంగా.

"గొడవ కాదు సామీ! ఇప్పటి వరకూ నా రంగి నా వెంట కబుర్లు చెబుతూ బాగానే వచ్చింది. ఈ చెట్టు వద్దకు రాగానే ఏమయ్యిందో తెలియదు. పిచ్చి పట్టిన దానిలా వింతగా ప్రవర్తిస్తోంది. ఏమయ్యిందో కాస్త చూడండి సామీ." అన్నాడు విచార వదనంతో.

గంగయ్య వెంటనే రంగమ్మ నుదుటిపై చెయ్యి పెట్టి చూసి – "రాజయ్యా! రంగమ్మకు గాలి సోకినట్టుగావుంది... నువ్వేమీ కంగారు పడకు. నా వెంట తీసుకురా. నయం చేస్తాను!" అన్నాడు.

రాజయ్య వెంటనే రంగమ్మను తీసుకుని గంగయ్య వెంట నడిచాడు.

గంగయ్య రంగమ్మతో తన పూజా మందిరంలో తన ఎదురుగా కూర్చోబెట్టాడు.

ఎదురుగా రంగమ్మలో ఉండి గంగయ్య చేసే తతంగమంతా చూస్తున్న పిల్ల దెయ్యానికి అదంతా ఒక వింతలా, విచిత్రంగా అనిపించింది. అది ఎంతో సంతోషిస్తూ తరువాత ఏమి చేస్తాడా... అని అతని వంక ఆశ్చర్యంగా చూడసాగింది.


ఇంతలో గంగయ్య తన పక్కనే వున్న సంచిలో నుంచి ఒక చిన్న కర్రను తీసి, దాన్ని భక్తితో ఒకసారి కళ్ళకు అద్దుకుని, బిగ్గరగా ఏవో మంత్రాలు చదువుతూ ముగ్గులో వున్న బొమ్మపై రెండు దెబ్బలు కొట్టాడు.

అంతే! మరుక్షణం ఆ దెబ్బలు రంగమ్మలో వున్న ఆ పిల్ల దెయ్యానికి గట్టిగా తగిలాయి.

ఊహించని ఆ హఠాత్పరిణామానికి అదిరి పడిన ఆ పిల్లదెయ్యం – "బాబోయ్... నన్ను కొట్టకండి. నాకు బుద్ధొచ్చింది. ఇంకెప్పుడూ మనుషుల జోలికి రాను." అంటూ అతని కాళ్ళపై పడింది.

"సరే! ఈ రోజుకి నిన్ను క్షమించి వదిలేస్తున్నాను... ఇంకెప్పుడైనా మనుషుల జోలికి వచ్చావో... నిన్ను సీసాలో బంధించి సముద్రంలో పారేస్తాను జాగ్రత్త!" అంటూ హెచ్చరించి దాన్ని వదిలేసాడు గంగయ్య.

"బతుకుజీవుడా!" అనుకుంటూ ఆ పిల్ల దెయ్యం వెంటనే రంగమ్మను వదిలి గాలిలో ఎగురుకుంటూ 'ఇకనుంచి తల్లి ఏం చెబితే అది వినాలని' అనుకుంటూ... తల్లిదెయ్యం దగ్గరకు చేరింది.





# నెల నెలా నవ్వుల వెన్నెల



ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి నెలా ఒక అంశం మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


ఈ నెల అంశం- కొత్తల్లుడు-పండగ




















వీడే సార్! నా మేనల్లుడు.. అల్లుడూనూ! ...ఒరేయ్! ఇలారా!.. వీరే మా బాస్...
హాఁ!...బాస్ ముందరన్నా అల్లుడన్న గౌరవం ఇవ్వొచ్చుగా!?
SARMA


ఎంగేజ్‌మెంట్ అయిందిగా.. డేటింగ్ కు వెళదాం అంటున్నాడమ్మా మా కొత్త అల్లుడు


ఇదీ మీ నాన్న నాకు యిస్తూ వచ్చిన మర్యాద....
మర్యాద
1 2 3 4 5 6
సంవత్సరం
M.A.
గణాంక శాస్త్రజ్ఞుడు
పెండేల


హలో... అమ్మా... పెళ్ళైన నెల రోజుల్లోనే మా ఆయన్ని బుట్టలో వేసుకోమన్నావు కదా.. అలాంటి బుట్టలేవీ మేముంటున్న సిటీలో దొరకట్లేదే.... అమ్మా...
అయ్యప్ప



ఏనాడు కాదెహే! పాతల్లుడూ!!


మీకేమో పేకాటపిచ్చి.. వాళ్ళకేమో మొఖమాటమాయె..... కనీసం కొత్తల్లుడినైనా వదిలిపెట్టండి....రాత్రి పన్నెండయింది...


కోడి పందేలైతే కేసులౌతాయని, కొత్తల్లుళ్ళతో మీ అన్నయ్య యిలా సరదా తీర్చుకుంటున్నాడొదినా....!
UTTAM


కనీసం ఓ వందమంది చేతయినా.. నా యూట్యూబ్ ఛానెల్ కి సబ్ స్క్రయిబ్ చేయిస్తానంటేనే.. పండక్కి వస్తా మామగారూ!!

# గ్రూప్ వైరాగ్యం



నిమ్మగడ్డ కృష్ణ,
8105712574.

**గవర్నమెంట్ ఉద్యోగం చేసి పదవి విరమణ చేసిన సత్యానందం సాహిత్యసేవ చేస్తే, కాలక్షేపం కూడా అవుతుంది కదా... అని నిర్ణయించుకొని వాట్సాప్‌లో ఒకగ్రూప్ క్రియేట్ చేసి ఆ లింక్‌ని అందరికి పంపి గ్రూప్‌లో జాయిన్ అవ్వమని ఆహ్వానించాడు.**

ఎన్ని ఎక్కువ గ్రూప్‌లలో ఉంటే అంత స్టేటస్‌గా ఫీల్ అయ్యే ప్రస్తుత పరిస్థితులలో పొలోమంటూ చాలామంది గ్రూప్‌లో చేరడమే కాక తమ స్నేహితులని, ఇతర గ్రూప్‌లలో తమకు తెలిసినవాళ్లందరిని చేర్పించారు.

దాదాపు నాలుగు వందలమంది సభ్యులుగా గ్రూప్‌లో ఉండటంతో ఎనలేని ఉత్సహం వచ్చింది సత్యానందానికి.

అందరికి స్వాగతం చెబుతూ– వెంటనే ఒక కవితల పోటీని నిర్వహించనున్నట్లు ప్రకటన చేసాడు.

అందరూ ఆనందం వ్యక్తం చేసారు

గ్రూప్‌లో ఒక అంశం ఇచ్చి దానికి 25 వరుసల కవిత్వం వ్రాసిన వారికీ పదిమందిని విజేతలుగా ప్రకటించి బహుమతులు అందజేస్తామని, అలాగే కవిత్వం వ్రాసిన వారందరికీ ప్రశంసాపత్రం అందజేస్తామని చెప్పి, ఫలానా తేదీలోపు పంపాలని ప్రకటన చేసాడు సత్యానందం.

పోటీలు ప్రకటించగానే మొదటి కవిత వచ్చింది.

అది చూడగానే సత్యానందం తెల్లబోయాడు.

ఒక్కో పదంతో ఇరవై లైనులు వ్రాసి ఉంది.

పైగా ఇది నా కవిత అని చివరలో హామీ ఇచ్చిన ఆ వ్యక్తి కనబడితే ఇది కవిత్వమా? అని గట్టిగా అడగాలనిపించింది.

కవిత అని పెద్ద వ్యాసం రాసి పంపాడో మహామేధావి. అది చూసి చిర్రెత్తుకొచ్చిన సత్యానందం వెంటనే ఆ వ్యక్తికీ ఫోన్ చేసి ముందు కవిత్వం అంటే ఏమిటో తెలుసుకోండి... అని క్లాస్ పీకాడు.

కొద్దిసేపటి తరువాత గ్రూప్ ఓపెన్ చేస్తే ఎవరో తనకు జరిగిన సన్మానం అంటూ ఒక ఇరవై ఫోటోలు పోస్ట్ చేసారు.

అవి చూడగానే తిక్కరేగిన సత్యానందం ఇట్లాంటివి ఈ గ్రూప్‌లో పోస్ట్ చెయ్యొద్దు అని సుతిమెత్తగా మెసేజ్ పెట్టాడు.

అలా మెసేజ్ పెట్టాడో లేదో ఎవరో యూట్యూబ్ వీడియో పెట్టి తన ఛానల్ లైకు చెయ్యమని సబ్‌స్క్రైబ్ చెయ్యమని మెసేజ్ పెట్టారు.

కోపాన్ని కంట్రోల్ చేసుకున్న సత్యానందం వెంటనే ఆ వీడియో డిలీట్ చెయ్యమని చెప్పాడు.

కవిత అని ఎవరో వికీపీడియాని కాపీ చేసి పెట్టారు.

ఇంకొకరు ఒక యాభై వరసల కవిత పంపారు... ఇదే అతివృష్టి అనుకుంటుండగా వేరెవరో ఆడియో పంపారు.

తీరా వింటే అది ఆ మహాతల్లి పాడిన పాట!

అమ్మా!... ఇది పాటల వేదిక కాదు తొలగించండి. అని సున్నితంగా చెప్పాడు సత్యానందం.

ఒకావిడ ఇంగ్లీషులో టైపు చేసి పంపి... సార్! నాకు తెలుగు టైపింగ్ రాదు... మీరే తెలుగులో కన్వర్ట్ చేసుకోండి అని పంపింది.

ఇంకో పెద్దమనిషి గురు బ్రహ్మ శ్లోకం నుండి మొదలు పెట్టి అన్ని శ్లోకాలు, పద్యాలూ వ్రాసాడు కానీ అసలు కవిత రాయలేదు.


ఒక కుర్రాడు సార్... సర్టిఫికెట్ ఒరిజినల్ ఇస్తారా? అని మెసేజ్ పెట్టాడు.

అప్పుడు– "చూడు బాబు! ఇది స్కూల్, కాలేజీ కాదు, సర్టిఫికెట్ ఇవ్వడానికి. ప్రోత్సహించాలని ఒక ప్రశంసాపత్రం ఇస్తాము. అంతే! అని రిప్లై ఇచ్చి.. మనసులో తెగ తిట్టుకున్నాడు సత్యానందం.

మరొకతను, తన బయోడేటా పంపి, చివరఖరన నాలుగులైనులు వ్రాసి పంపాడు. అతను ఉద్యోగానికి అప్లికేషన్ పంపాడో లేక ఎందుకు పంపాడో అర్ధం కాక జుట్టు పీక్కోబోతూ... తమాయించుకున్నాడు సత్యానందం.

ఇంతలో వరసగా పది ఫోటోలు వచ్చాయి.

ఏమిటని చూస్తే తాను వ్రాసిన కవితలు వివిధ పత్రికలో పడ్డాయని, పత్రికల వారికీ కృతజ్ఞతలు



అని పోస్ట్ చేసారు ఎవరో.

అది చూసి బీపీ పెరిగిపోయిన సత్యానందం పోస్ట్ చేసిన అతనికి ఫోన్ చేసి–వాళ్ళు ప్రచురిస్తే ఆ పత్రికల వారికీ వ్యక్తిగతంగా ధన్యవాదాలు చెప్పాలని గాని, ఆ పేపర్ క్లిప్పింగులు గ్రూప్లో పోస్ట్ చేసి ఇక్కడ కృతజ్ఞతలు చెప్పడం ఏమిటి? అని చడా మడా అరిచేసాడు.

ఎవరో కవితతో పాటు... ఫోటో కూడా పంపారు. పోనిలే అని ఊరుకున్నాడు సత్యానందం. ఇక ఆ తరువాత అందరూ ఫోటోలు పంపడం మొదలెట్టారు.

మరోపక్క అడ్మిన్‌గారు, ఈ ఫోటోలు, వీడియోలు, ఆడియోలుతో మా ఫోన్ మెమరీ నిండిపోతుందని ఇతర సభ్యుల మెసేజులు.


ఇంతలో... సత్యానందానికి ఒక ఫోన్ వచ్చింది, అవతలినుండి –

హలో!...సత్యానందం గారా? అని అడిగి... మేము మిత్రఆర్ట్స్ సంస్థ నుండి మాట్లాడుతున్నాము మీరు చేస్తున్న సాహితి సేవకు మెచ్చి మీకు అపర సాహిత్య బ్రహ్మ అనే బిరుదుని ఇద్దామనుకుంటున్నాము... అని చెప్పి అందుకోసం మీరు ఒక పాతిక వేలు మాకు పంపండి... ప్రముఖులతో సన్మానం చేయిస్తాము. దానికి ఇంకో ముప్పయి వేలు కడితే చాలుఅని ఇంకా ఏదేదో చెప్పుకుంటూ పోతున్నాడు...

వెంటనే ఫోన్ కట్ చేసిన సత్యానందం.

గ్రూప్ పెట్టి ఒకరోజు కూడా కాలేదు... అప్పుడే నాకు సన్మానం, బిరుదులు అంట!... ఏదో కాలక్షేపానికి గ్రూప్ క్రియేట్ చేసి నాలాంటి వాళ్ళందరిని ఒక చోట చేరుద్దామని ఆశ పడితే వీళ్ళందరూ నన్ను చంపుకు తింటున్నారు... దీని కంటే హాయిగా రోజు గ్రంథాలయానికో, పార్కుకో వెళ్లితే మనః శాంతిగా ఉంటుంది... అనుకోని వెంటనే గ్రూప్ క్లోజ్ చేసాడు సత్యానందం.

అంతేకాదు ఎవరు ఆహ్వానించినా ఏ గ్రూప్‌లలో జాయిన్ అవ్వకుండా హాయిగా ప్రశాంత జీవితం గడపసాగాడు సత్యానందం.



# నవ్వించే రాగాలు

**సర్కారు వారి పాట చిత్రంలోని**
**కమాన్ కమాన్ కళావతీ పాటకు పారడి**

**-ఎన్.పి.ఎస్.రావు, న్యూజిలాండ్**

**రో**జూ ఈ అంట్లు పోగేనా? నీ వాలక మింతేనా?
వంటింట్లో కుప్ప పెరిగేనా? నువ్ రాకిట్లా ఎండేనా?
వందో ఒక వెయ్యో ఒక లక్షో గిన్నెలు పోగు పడినాయా
ఏందే ఈ మాయా...
ముందో అటు పక్కో ఇటు దిక్కో బాగా జిడ్డుగా మారాయా
పోయిందే సోయా...
ఇట్టాంటి వన్నీ అలవాటే లేదే
నీలా నేనెపుడు తోమిందే లేదే...
గుండె దడగుందే అదిరిందే జడిసిందే
నిను తోమెయ్‌మని తెగ పిలిచినదే...
కమాన్ కమాన్ జాంబావతీ... నువ్వే గతే నువ్వే గతీ..
కమాన్ కమాన్ జాంబావతీ...నువ్వు రాకుంటే అధోగతే!
రోజూ ఈ అంట్లు పోగేనా? నీ వాలక మింతేనా?
వంటింట్లో కుప్ప పెరిగేనా? నువ్ రాకిట్లా ఎండేనా ?
వందో ఒక వెయ్యో ఒక లక్షో గిన్నెలు పోగు పడినాయా
ఏందే ఈ మాయా...
అన్యాయంగా నాగా పెట్టావే...
అన్నం మానేసి నీకై చూసేలా...
దుర్మార్గంగా కబురుని పంపావే..
నిద్ర మానేసి నిన్నే తిట్టేలా...
రంగా ఘోరంగా ఆ అంట్లని వదిలావే...
దొంగా చందంగా వెండి గిన్నెలు దోచావే...
అట్ట కట్టించీ ఎండించి మండించి
ఈ గిన్నెలు తగలెడితివి కదవే...
కళ్ళాపదా జాంబావతీ... బురద మయమైందే వాకిలి
స్వీపింగిదా జాంబావతీ...ఇల్లు తుడిచింది చాలుతీ
కమాన్ కమాన్ జాంబావతీ... నువ్వే గతే నువ్వే గతీ...
కమాన్ కమాన్ జాంబావతీ... నువ్వు రాకుంటే అధో గతి...
రోజూ ఈ అంట్లు పోగేనా? నీ వాలక మింతేనా ?
వంటింట్లో కుప్ప పెరిగేనా ? నువ్ రాకిట్లా ఎండేనా ?
వందో ఒక వెయ్యో ఒక లక్షో గిన్నెలు పోగు పడినాయా
ఏందే ఈ మాయా.
ముందో అటు పక్కో ఇటు దిక్కో బాగా జిడ్డుగా మారాయా...
పోయిందే సోయా.





# టీశతకం


**-విట్టుబాబు**

కొందరు జుర్రని పీల్తురు
కొందరు నినుc జప్పరించి కొనియాడెదరే
కొందరు చక్కెర బోతురు
కొందరు చక్కెరయె లేక కోరెదరే 'టీ'. ॥69॥
నీ మిత్రులు బజ్జీలా
సౌమిత్రినిc బోలువార జంతిక, పకోడీ
యా మధురపు బిస్కత్తులు
క్షేమంబా! కారపూస చేగొడులున్ 'టీ'. ॥70॥
సభయో, సంకుల సమరమొ,
విభవము గల వారు గలియ వీలగు చోటో
శుభకరమౌ నిను ద్రావగ
నభములc దేల్చెదవు నీవు నచ్చితివే 'టీ'. ॥71॥
కలవారు లేనివారని
దలతువ? యలరింతువీవు ధాత్రీ జనులం
బొలతులc బురుషులc బిల్లల,
కులమత బేధములు లేని కోణంగివి 'టీ'. ॥72॥
నగరమునను సైకిళ్ళను
భగభగమను నిన్ను గట్టి ఫ్లాస్కుల లోనన్
దెగనమ్ముచుc దిరుగంగా
ధగధగ సంపదలనిచ్చు ధన్యవులే 'టీ'. ॥73॥
తలవంచుచుc గైకొనరా
చలి వేసవి వర్షకాల సాయపు వేళన్,
దెలవారు సమయమందున
సలసల కాగించి నిన్ను జవరాలా 'టీ'. ॥74॥
పారా గాచెడి వీరుడు,
పారాయణ సేయునట్టి పండితుడైనన్
నారాయణ! నారాయణ!!
గారము తో నందుకొనర కాఫీతో "టీ". ॥75॥
బంధువుc బోయిన నేడ్చుచు
బంధమ్ములc దలచుకొనెడి బంధుజనమ్ముల్
గుందుచు నినుc గొను క్షణమున
బంధమ్మును మరతురెటుల బహుచిత్రమె 'టీ'. ॥76॥



ఆడాళ్ళూ మీకు జోహార్లు
డి. శంకర్


ఈవిడ ఏడుపు చూసి భర్త ప్రాణాలకోసం
వచ్చిన సతీసావిత్రనుకునేరూ... ఇంట్లో అన్ని
పనులు భర్త చేస్తాడు... ఎలాగైన ఆయన్ని తిరిగి
పంపమంటుంది
?!


ఈ సంచిలో కూరగాయలు.. చాకు, కట్టర్
పెట్టాను... ఆఫీసులో టైం దొరికినప్పుడు
కట్ చేసి పెట్టుకోండి... రాత్రికి వంట చేయడం
మీకే సులువవుతుంది...
?!


నా భార్య అర్ధరాత్రి ఒంటరిగా తిరిగి వచ్చి
మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చిందని నిరూపిస్తానని
వెళ్ళిందిరా... ఒకవేళ నిజంగానే తిరిగి వస్తుందంటావా..!?
?!


పెళ్ళిలో జరిగిన బిందెలో ఉంగరం తంతులో
పెళ్ళి కొడుకుది కాస్త పైచేయైతే తట్టుకోలేక
పెళ్ళి కూతురు ఇలా....
?!


మీ అమ్మాయికి చాకులాంటి కుర్రాడు
కావాలన్నారుగా.... తెచ్చాను, వెనుకాముందు
ఎవరూ లేరు... మీ అమ్మాయిని పిలవండి...?!




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. ఆమె పెట్టే ఇబ్బందులు భరించలేక ఆమెని విడుదల చేస్తాడు ఓలె. ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే యిచ్చి ఇందు పెళ్ళి చేయాలనుకుంటుంటాడు. ఆంధ్ర కుర్రాడు చందుని ఇష్ట పడుతుంది ఇందు. అయితే ఇందు నాన్న తెలంగాణ అబ్బాయికే ఇందునిచ్చి పెళ్ళి చేయాలనుకునేందుకు కారణం వంద సంవత్సరాల గతంలోకి వెళ్ళాల్సిందే... అలా వెళ్ళాక... సుబ్బారావు. అప్పన్నలు పోలీస్ ట్రైనింగ్ కోసం హైదరాబాద్ వెళతారు. ఖాళీ టైంలో ఒక గుర్రపు బండిని మాట్లాడి సిటీ చూడ్డానికి బయలుదేరుతారు... గోల్కొండ కోట దగ్గర్నుంచి ఒక పొట్టి వ్యక్తి వీళ్ళను వెంబడిస్తుంటాడు. అతన్ని ఆపి సుబ్బారావు ప్రశ్నలు అడుగుతాడు... **ఆ తర్వాత.....**

**ప్రస్తుతం...**

**ఆ వ్యక్తి వెళ్లిపోయాక, వీరిద్దరూ కూర్చున్నారు.**

**"ఏమిటంటాడు?" అన్నాడు అప్పన్న.**

**"ఆ పిల్లల తండ్రి ఇతడు... అతని భార్య, మన వీరత్వం గురించి తెగ పొగిడిందట... పదే పదే మనకు కృతజ్ఞతలు చెప్పాడు. కాసేపట్లో... నిజాం రాజుగారు వస్తారట. రాగానే..భోజనం వడ్డిస్తారట... బాగా తినండి... అని చెప్పాడు. నాకు వెజిటేరియన్ ఫుడ్ కావాలి... ఉందా అని అడిగాను. ఉందట! ఇంకా కొందరు వెజిటేరియన్స్ ఉన్నారట ఇక్కడ. ఇంకా డాన్స్ ప్రోగ్రాములు, షాయరీలు... అంటే కవితలు చదివే ప్రోగ్రాములు... ఇలా ఏంటేంటో ఉన్నాయట. ఎంజాయ్ చేయండి... అని చెప్పి వెళ్ళాడు."**

"ఓహో..."

"అంతేకాదు... వారి ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు, థాంక్స్ చెప్పాడు."

ఈ లోపు ఏదో సైరన్ లాంటిది మోగింది.

వేదిక మీద కార్యక్రమం ఆగింది.

అందరూ లేచి నిలబడ్డారు.

నిజాం ప్రభువు, ఆయన బాడీగార్డ్‌లతో సహా లోపలికి వచ్చాడు.

అందరూ, ఆయనకు సలాం చెప్తున్నారు.

ఆయన చిరునవ్వు నవ్వుతూ... వేదికకు దగ్గరలో ఆయన కోసం ప్రత్యేకంగా వేసి ఉంచిన గుండ్రపు టేబుల్ దగ్గర, ప్రత్యేకమైన కుర్చీలో

కూర్చున్నాడు.

ఆ తర్వాత అందరూ కూర్చున్నారు.

ఆయన పక్కన, ఉజ్బెకిస్తాన్ నుండి వచ్చిన ఆయన బంధువులు అదే టేబుల్ దగ్గర కుర్చీ లలో కూర్చున్నారు.

మళ్ళీ వేదికపై కార్యక్రమం మొదలయ్యింది.

ఇక వడ్డించడం మొదలుపెట్టారు.

"సుబ్బారావు గారు! వెజిటేరియన్ తినే వారికి ప్రత్యేకంగా ఆ బల్లల దగ్గర వడ్డిస్తు న్నారు. నేను, అక్కడికి వెళ్లి తింటాను..." అన్నాడు.

అప్పన్న నాయుడు మాంసాహారి.

అప్పన్న, సరేనని తలూపాడు.

సుబ్బారావు, శాఖాహారులకు ప్రత్యేకంగా వడ్డిస్తున్న మరో బల్ల దగ్గర కూర్చున్నాడు.

అప్పన్న బల్ల దగ్గర మరికొందరు కూర్చు న్నారు.

పొట్టి గెడ్డం,తల పై బఫూన్ టోపీ ఉన్న ఒక విదూషకుడు వేదిక మీదికి వచ్చి, ఉర్దూలో జోక్ చెప్పాడు.

చాలామంది పగలబడి నవ్వారు.


సుబ్బారావు కూడా పగలబడి నవ్వాడు.

"ఏమిటంటాడు?" అన్నాడు అప్పన్న

"జోక్ చెప్పాడు."

"ఏమిటది! అందులో తలాక్ అంటే... విడాకులు అని మాత్రం తెలుసు. ఆ ముక్క తప్ప ఏమీ అర్ధం కాలేదు!" అన్నాడు అప్పన్న.

"ఒకతను తప్ప తాగి... రోడ్డు మీద కనిపిం



చాడట. ఎందుకురా తాగుతున్నావ్... అని అడిగితే, భార్యతో తెగతెంపులు చేసుకున్నా...ఆ బాధలో తాగుతున్నా అన్నాడట. భార్యతో ఎందుకు విడిపోయావ్? అని అడిగితే...తప్ప తాగే అలవాటు ఉండడం వల్ల! అని సమాధానం ఇచ్చాడట!"

అప్పన్న చిరునవ్వు నవ్వి–

"ఇది మామూలు జోకేగా... దీనికే అంతగా నవ్వాలా?" అన్నాడు అప్పన్న.

"మామూలు జోకేననుకోండి... కానీ జోక్ అర్థమైనప్పుడు... విడిగా ఉంటే తక్కువగా నవ్వుతాం... అదే, గుంపుగా ఉంటే... చిన్న జోకుకైనా పెద్దపెట్టున నవ్వుతాం. ఇదే హాస్యపు తర్కం!" అన్నాడు సుబ్బారావు.

ఒక ఉర్దూ కవి, వేదిక మీదికి ఎక్కి, కాగితం తెరిచి ఏదో చదవసాగాడు.

ఆయన ఒక లైన్ చదవగానే...అందరూ–

"వహ్వా...వహ్ వా..." అంటున్నారు.

అదేంటో అర్థం కాకపోయినప్పటికీ... అప్పన్న కూడా, అందరితో వంతపాడుతూ

"వహ్వా...వహ్ వా..." అన్నాడు.


వేదిక మీద నాట్యం ప్రారంభం అయ్యింది.

ఏదో ఉర్దూ పాటకు... ఒకామె నాట్యం చేస్తోంది.

అంతా ప్రశాంతంగా ఉందనుకునే తరుణంలో... ఎవరో గట్టిగా అరిచారు...

"సాంప్...సాంప్..."

"పాము...పాము..."




ఆరడుగుల పొడవైన పాము, మెలికలు తిరుగుతూ హాల్‌లోని బల్లల కింది నుండి వెళుతోంది.

భయంతో కొందరు బల్లలు, కుర్చీలు ఎక్కారు... కొన్ని బల్లలు కిందపడ్డాయి.

ఏం జరిగిందో తెలీదు గానీ... ఒక లాంతరు హాలు మధ్యలో ఉన్న తెర మీద పడి... తెర భగ్గున మండింది.

స్త్రీలు, పిల్లలు హాహాకారాలు చేసారు.

నిజాం సైనికులు, నిజాం రాజుకు, ఆయన బంధువులకు రక్షణ వలయంగా ఏర్పడి, బయటకు తీసుకుపోతున్నారు.

తోపులాట...ఆ హాలుకు రెండు వైపులా గోడలకు ఉన్న నాలుగు ద్వారాల నుండి, జనం తోపులాటతో అటు ఇటు పరుగెత్తున్నారు.

స్త్రీలను విడిగా కూర్చోబెట్టారు కాబట్టి, స్త్రీలు ఎవరూ బుర్ఖాలు ధరించి లేరు.

పదిహేను నిమిషాల తర్వాత, ఏదో పెద్ద కేక వినిపించింది.

ఐతే, మిగతా కేకల్లో... గోలలో ఆ కేక... చావుకేక అని ఎవరికీ అర్థం కాలేదు.

కొందరు సైనికులు నీళ్లుపోసి, నిప్పును ఆర్పేసారు.

హాలు మధ్యలో.. ఒక స్త్రీ పడి ఉంది, ఆమె భుజంలో ఒక బాకు దిగి ఉంది.

సైనికులు, ఆమెను ఆసుపత్రికి తరలించడం కోసం, కారు దగ్గరికి తీసుకొచ్చారు.

అప్పటికే అతిథులందరూ బయటికి పరుగెత్తారు.


ఆ స్త్రీని కారులోకి ఎక్కిస్తుంటే, ఎవరో ఒక పురుషుడు వచ్చి ఆమెకు ఏదో చెప్తున్నాడు.

ఆ తర్వాత, సైనికులను పిలిచి ఏదో చెప్పి, ఆ పురుషుడూ కారు ఎక్కాడు.

కారు వేగంగా ఆసుపత్రివైపు వెళ్ళిపోయింది.

"ఎవరామె?.." ఎవరో ఎవరినో అడుగుతున్నారు.

"ఆమె ఉజ్బెకిస్తాన్ నుండి వచ్చిన రాజ బంధువులలో ఒకరు. ఎవరో, ఆమె మీదికి బాకు విసిరారు!"



"విసిరారా? పొడిచారా?"

"అబ్బా! నాకేం తెలుసు."

"సరే, ఆమెతో కారులో వెళ్లిన పురుషుడు ఎవరు?"

"ఇంకెవరు... ఆమె మొగుడు?"

"ఓహో! బహుశా నీకేం కాదులే... అని ఓదార్చి ఉంటాడు... అంతేగా!"

"కాదు."

"మరి?"

"ఆమె మెడలో ఉండాల్సిన 56 వజ్రాలున్న హారం... ఇప్పుడు ఆమె మెడలో లేదట...బహుశా ఎక్కడో జారిపోయి ఉంటుంది. సైనికులను ఆ హాల్‌లోకి పంపిస్తా... అన్నాడు!"

"జారిపోలేదట... ఎవరో ఆ హారాన్ని, తన మెడలో నుండి లాగినట్లు అనిపించింది... అని ఆమె చెప్పింది. వెంటనే.. సైనికులను పిలిచి, ఇదే విషయం చెప్పాడు!"

ఈ సంభాషణ అంతా అక్కడ ఉన్న వారు కూడా విన్నారు.

"దొంగ ఎవరో పట్టుకోవాలి...వాడి రెండు చేతులూ నరికి పారెయ్యాలి!" సైనికుల మీద అజమాయిషీ చేసే సైన్యాధ్యక్షుడి లాంటి ఓ వ్యక్తి గట్టిగా అరుస్తున్నాడు.

దాదాపు రెండు గంటల తర్వాత...అప్పన్న, మరో అరగంటకు సుబ్బారావు..సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో తమ టెంట్ దగ్గర కలుసుకున్నారు.

"నేను మీ కోసం ఆ రోడ్ల పై చాలా సేపు వెతికాను!" అన్నాడు అప్పన్న.

"నేనూ వెతికాను. ఐతే... ఆ హడావుడిలో పురుషులు వచ్చే తలుపు దగ్గర తోపులాట ఉండడంతో, స్త్రీలు వచ్చిన తలుపుల వైపు వెళ్ళి, అటువైపు నుండి కిందికి దిగాను... అసలే పెద్ద ప్యాలెస్... ఎటు వెళుతున్నానో కూడా తెలీదు. మెయిన్ రోడ్డు వైపు కాకుండా...ఇంకేదో రోడ్డులోకి వెళ్లిపోయాను... ఎటు రోడ్డులోకి వెళ్ళినా ప్యాలెస్ కనిపిస్తూనే ఉంది కానీ, మెయిన్ రోడ్డు వైపు అంత ఈజీగా రాలేకపోయాను. దాదాపు గంటన్నర తర్వాత, మెయిన్ రోడ్డులోకి వచ్చాను. అక్కడ సైనికులు ఏవో సోదాలు నిర్వహిస్తున్నారు. ఏం జరిగిందో తెలీదు!" అన్నాడు అప్పన్న.

"ఆ ఉజ్బెకిస్తాన్ మహిళ మెడలో 56 వజ్రాలున్న హారం పోయిందట!" అన్నాడు సుబ్బారావు.

"ఏంటీ!" ఆశ్చర్యంగా అరిచాడు అప్పన్న.


అప్పన్న, సుబ్బారావు ఉదయం అల్పాహారం తీసుకుంటుండగా అటెండర్ వచ్చి– "మీ ఇద్దరిని, పెద్ద సార్ పిలుస్తున్నారు!" అన్నాడు.

"తిండి తినేటప్పుడే పిలుస్తారు...ఈ పెద్ద సార్లు! ఇప్పుడు తినకపోతే, బ్రేక్ ఫాస్ట్ టైం అయిపోయిందని, ఇక్కడి సర్వింగ్ టీం వాళ్ళు తిండి పెట్టరు... ఊ! కానివ్వండి అప్పన్న. గేదెలు తోసినట్టు ముందు కడుపులోకి అయితే తోసేద్దాం. ఆ తర్వాత, టైంను బట్టి నెమరు వేద్దాం." అన్నాడు సుబ్బారావు. **(సశేషం)**

## ఫొటో టూన్

రఘు







# నచ్చిన కార్టూన్‌కు కానుక!




**కార్టూనిస్టు శ్రీ టి.ఆర్.బాబు, తమ తల్లి దండ్రులు శ్రీ తోట జగన్నాథరావు, సరోజినీ స్మారకంగా, హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లోంచి ఈ 14 కార్టూన్లకు 50 రూపాయలు చొప్పున బహుమతులు ఇస్తున్నారు.**























డోంట్ వర్రీ... మీ ఆయనకు ఏమి లేదమ్మా! అస్తమానం సెల్‌ఫోన్‌లో బ్రౌజింగ్ చేయడం వల్ల వేళ్ళు అరిగిపోయాయి!
డా॥ చర్మేశ్ MD.
చర్మ వ్యాధుల స్పెషలిస్ట్
MA.రవూఫ్


గాడిద పాలు లీటరు ఏడు వేల రూపాయలు
గోమాత
వర్మ VIZAG



వీడు బడిలో ఇంగ్లీషు, తెలుగు చెప్పిస్తున్నారు... అందుకే వీడు
అమ్మ మ్మి... తండ్రాడ
అని అంటున్నాడు వదినా..??


రెండ్రెళ్లు నాలుగు కద అంటారేంటి సర్!
ఎవ్వరైనా కారంటే నాపేరు చెప్పు - అర్థమైందా?


అతను పెద్ద సెలబ్రిటీ అధికార పక్షాన్ని ఎప్పుడూ తిడుతునే ఉంటాడు అందుకే ఎందుకైన మంచిదని ఎప్పుడూ సెక్యూరిటీ తోనే వెళ్తాడు


'ఆడవారి మాటలకు అర్థాలే వేరులే' అన్నారని, నేను మందులు వేసుకోమంటే వేసుకోకుండా కూర్చున్నావా!!!
దాస్


మా సారు ఫోటోనే ఉండాలి!
కాదు! మా సారుదే!!
పన్ను కట్టేది నేను! నాది ఉండాలి!!
చౌక ధరల దుకాణం


చూడు బాబూ! మేం ప్రభుత్వ సర్వే చేస్తున్నాం... మీ ఏరియాలో పేదవారు ఎవరైనా ఉన్నారా?..

ఆరోగ్యకరమైన హాస్యంతో, వెలువడుతున్న ఏకైక హాస్య మాస పత్రిక

# హాస్యానందం

గత 20 ఏళ్ళుగా ఇంటిల్లిపాదినీ
నవ్వించే పని పెట్టుకున్న ఏకైక తెలుగు హాస్య మాస పత్రికకు
చందాదారులుగా చేరండి...
ఆరు రుతువుల్లో నవ్వుల ఆమనిని ఆస్వాదించండి!

| సంవత్సర చందా- రూ 300/-లు | రెండేళ్ళ చందా- రూ 500/-లు |
|---|---|

**జీవితచందా- రూ 5000/-**



**జీవిత చందాదారులకు ఆఫర్లు:**

- వీరికి పత్రిక ప్రతినెలా రిజిష్టర్ పోస్ట్‌లో పంపబడుతుంది.
- సంవత్సరంలో ఒక నెల వీరి కోరిక మేరకు 'శుభాకాంక్షలు' ప్రకటన ప్రచురిస్తాం!

మరిన్ని వివరాలకు
9 8 4 9 6 3 0 6 3 7 నెంబరకు
సంప్రదించండి!

Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# PRIYANKA PANDA
DESIGNER STUDIO

## Designing & Stitching

### MEN

*Sherawani, suits, blazers, tuxedo, shirts,trousers, kurtas, digital printed t-shirts*

### WOMEN

*Lehangas, blouses, aari / maggam work, long frocks, wester wear, sarees, shararas, palazzo, culottes*



Priyanka Panda Designer Studio, Plot No-173, OU Colony, Shaikpet, Manikonda Road,
Hyderabad-500 008
Call: +919959222411. email: labelpriyankapanda@gmail.com

Hasyanandam October 2022. RNI No. APTEL 08387/01/1/2003-TC



రండి! దర్శించండి!! తరించండి!!!

# శ్రీ అష్టాదశ శక్తిపీఠ సహిత శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానం

**కీ॥శే॥ శ్రీ గట్టు రాం రాజేశం గుప్తగారి సత్సంకల్పముతో...**

గౌ॥ శ్రీమాన్ కె.వి.రమణాచారి IAS, Retd గారి పర్యవేక్షణలో...

## ఆనంద నిలయం ఆవరణలో
## గ్రా॥ కొండపాక. జి॥ సిద్ధిపేట

అమ్మవారి అనంతరూపాలలో అష్టాదశ శక్తి స్వరూపాలు అత్యంత శక్తివంతమైన రూపాలు. ఒక్కో రూపం ఒక్కోరకంగా ప్రభావవంతమైనది. అమ్మవారి ఆవిర్భావంతో, మన భారతావని పవిత్ర పుణ్యక్షేత్రంగా విరాజిల్లుచున్నది. అంతటి గొప్ప మహిమాన్విత శక్తిపీఠ క్షేత్రంగా భారతదేశంలో, మన తెలంగాణ రాష్ట్రంలో సిద్ధిపేట జిల్లాలోని కొండపాక గ్రామంలో ఆగమశాస్త్ర విధానంలో వాస్తురీత్యా చక్కని శిల్పసంపదతో నాణ్యత గల నిర్మాణముతో శ్రీశ్రీశ్రీ పుష్పగిరి పీఠాధీశ్వరుల.... ఆశీరనుగ్రహ నిర్వహణలో త్యాగధనుల విరాళములతో ఒక అద్భుతమైన అష్టాదశ శక్తి క్షేత్రంగా శాస్త్రీయ విధానంగా అతి త్వరలో వైభవోపేతంగా ప్రతిష్ఠింపబడుతున్నదని తెలుపుటకు సంతోషిస్తున్నాం. ఇంకా నిర్మాణంగా నున్న, రాజగోపురం, ధ్యాన మండపం, యజ్ఞశాల, వంటశాల, అర్చకుల గృహసముదాయం, భక్తులకు నివాస వసతి గృహసముదాయం అనేక హంగులతో సొబగులతో నిర్మించుటకు సంకల్పించినాం. ఇంతటి గొప్ప విశిష్ఠత గల వైభవోపేతమైన ఈ శాస్త్రీయ అష్టాదశ శక్తిపీఠ రామలింగేశ్వర స్వామి క్షేత్రానికి భక్తులు, దాతలు యథామతిగా యథారీతిన తమ తమ శక్త్యానుసారంగా తను, మన, ధన, సేవా సహకారాలందించి ఈ పవిత్ర పుణ్యకార్యక్రమంలో యథోచితంగా పాల్గొనగలరని సకల భక్తజనావళిని సాదరపూర్వకంగా ఆశిస్తూ ఆహ్వానిస్తున్నాం.

**ఆలయ ట్రస్టు సభ్యులుగా చేరడానికి రూ.3,00,000 విరాళం అందించి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కండి!**

ట్రస్ట్‌కు ఇచ్చే విరాళాలకు ఇన్‌కంటాక్స్ 80-జి సెక్షన్ ప్రకారం ఆదాయపు పన్ను మినహాయింపు ఉంది.

**Provisional Approval Number AAHTA 8091JF20206**

Ashtadasha Shakthi Peetha Sahitha Ramalingeswara Swamy Charitable Trust,
A/C.No-39153802660, IFSC-SBIN005881, Branch: SBI, ADB, Siddipet

వివరాలకు సంప్రదించండి:

శ్రీ అయిత నాగరాజు-9583599999, శ్రీ పెద్ది వైకుంఠం-9440003943, శ్రీ గట్టు రవీందర్-9848504656